

**ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్**

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




**ఆపరేషన్ సింధూర్: పాక్‌కు సాయం చేశామని తొలిసారి ఒప్పుకున్న చైనా**


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 72 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 09-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్



- ఏపీ ఈసెట్ 2026 ఫలితాలు విడుదల
- మొత్తం 91.72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాలను 'ఎక్స్' వేదికగా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్
- అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ర్యాంకు కార్డుల వెల్లడి
- బీటెక్ సెకండియర్‌లోకి లేటరల్ ఎంట్రీ కోసం ఈ పరీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు - మిగతా 2 లో

## జగన్ పాలనను ఏపీ ప్రజలే తిరస్కరించారని ఎద్దేవా



- టీవీకే విజయం వెనుక జగన్ ఫొటో ఉందనే ప్రచారంపై సత్యకుమార్ విమర్శలు
- విజయ్‌ని గవర్నర్ ఇబ్బంది పెడుతున్నారనే ప్రచారంలో నిజం లేదన్న సత్యకుమార్
- రోజా ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ ఓటమి తప్పదని వ్యాఖ్య

తమిళనాడు రాజకీయ పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ - మిగతా 2 లో

# 'నేను కాదు మనం' అనే స్ఫూర్తితో పనిచేయాలి

- ముగిసిన 7వ జిల్లా కలెక్టర్ల సమావేశం
- చంద్రబాబు కీలక ప్రసంగం
- 25 ప్రాధాన్యతా ప్రాజెక్టుల పూర్తికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల
- అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు సంతృప్త స్థాయిలో ఇవ్వాలని ఆదేశం
- 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామన్న సీఎం




రాష్ట్ర పరిపాలనలో ప్రజలే కేంద్రంగా పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలని, 'నేను కాదు, మనం' అనే సామూహిక స్ఫూర్తితో ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## మమతా బెనర్జీని ఆమె నియోజకవర్గంలో సువేందు ఓడించారు



- టీఎంసీ ఓటమితో రాష్ట్రంలో అరాచక పాలన ముగిసిపోయిందన్న కేంద్రమంత్రి
- బెంగాల్‌లో బీజేపీ అద్భుత విజయం సాధించిందని వ్యాఖ్య
- అభివృద్ధితో పాటు హామీలు నెరవేర్చే బాధ్యత బీజేపీపై ఉందని వ్యాఖ్య

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి,మాజీ ముఖ్యమంత్రి మమత

## విజయ్ తో పాటు 107 మంది ఎమ్మెల్యేలు

# రాజీనామా చేస్తే

ఆ తర్వాత ఏం జరుగుతుంది?

- భారీ మెజార్టీ సాధించినా విజయ్‌ను ఆహ్వానించని గవర్నర్
- విజయ్ సీఎం కాకుండా అడ్డుకునేందుకు ఒక్కటవుతున్న డీఎంకే, అన్నాడీఎంకే
- అదే జరిగితే 107 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామన్న విజయ్
- మళ్లీ ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని హెచ్చరిక
- అదే జరిగితే తమిళనాడులో రాష్ట్రపతి పాలన వచ్చే అవకాశం




తమిళనాడు రాజకీయాల్లో టీవీకే (ఒఖ) అధినేత విజయ్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెను

## అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్




- మమత ముందున్న మార్గం ఏంటి?.. రాజ్యాంగం ఏం చెబుతోంది?
- పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి
- సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించిన మమతా బెనర్జీ
- అసెంబ్లీ రద్దయితే సీఎం పదవిలో కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమన్న నిపుణులు
- ఆపద్ధర్మ సీఎంగానైనా కొనసాగడం గవర్నర్ విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది
- ఎన్నికల ఫలితాలపై అభ్యంతరాలుంటే హైకోర్టులో పిటిషన్ వేయడమే మార్గం

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తెలియదు



- బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురి చేశారన్న బండి సంజయ్
- అలా హింసించడం తమకు తెలియదన్న బండి సంజయ్
- వారిలా డ్రగ్స్ తీసుకోవడం తనకు తెలియదని వ్యాఖ్య

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా 2 లో

# వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది

- కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం
- అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కన పెట్టాలన్న సీఎం
- కొడంగల్‌ను రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న రేవంత్ రెడ్డి




వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని భక్తులకు కూడా ఈ ఆలయం మరింత చేరువగా ఉంటుందని

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన

ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!




- ఎల్లుండి హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ
- బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆంక్షలు
- రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు
- డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం

ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. - మిగతా 2 లో

## పుతిన్ హత్యకు కుట్ర

ఎక్కువ కాలం బంకర్లోనే గడుపుతున్న రష్యా అధినేత

- పుతిన్ భద్రత మరింత కట్టుదిట్టం
- బహిరంగ పర్యటనలను పూర్తిగా తగ్గించుకున్న పుతిన్
- పుతిన్ ఉండే ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలపై నిషేధం



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై హత్యాయత్నం జరిగినట్లు వస్తున్న వార్తలు అంతర్జాతీయ స్థాయిలో పెను సంచలనం రేపుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్న ఈ తరుణంలో, పుతిన్ తన భద్రతను అత్యంత కట్టుదిట్టం చేసుకోవడం గమనార్హం. ఈ ప్రపంచంలోనే - మిగతా 2 లో

## హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత

అమెరికా, ఇరాన్ మధ్య కాల్పులు



- హర్మూజ్‌లో తమ మూడు నౌకలపై ఇరాన్ దాడి చేసిందన్న ట్రంప్
- ఇరాన్ దాడిని తిప్పికొట్టామని, దళాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వెల్లడి
- ఒప్పందంపై త్వరగా తేల్చుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్‌కు హెచ్చరిక
- అమెరికానే కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఆరోపించిన ఇరాన్

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. హర్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న తమ మూడు యుద్ధనౌకలపై - మిగతా 2 లో

## మమతా బెనర్జీని ఆమె నియోజకవర్గంలో సువేందు ఓడించారు

మొదటిపేజీ తరువాయి – అధికారి ఆమె సొంత నియోజకవర్గంలో ఓడించారని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, బెంగాల్ ఐదు దశాబ్దాల పాటు ప్రజాస్వామ్య క్షీణత, శాంతిభద్రతల పతనంతో తీవ్ర సమస్యను ఎదుర్కొందని అన్నారు. ఇప్పుడు టీఎంసీ ఓటమితో రాష్ట్రంలో అరాచక పాలన ముగిసిపోయిందని వ్యాఖ్యానించారు. బీజేపీ బెంగాల్‌లో అద్భుత విజయం సాధించిందని అమిత్ షా అన్నారు. ఈ విజయం అసాధారణమని, బెంగాల్ చరిత్రలోనే కీలక మలుపు అన్నారు. ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత ఇప్పుడు బీజేపీ పైనే ఉందని స్పష్టం చేశారు. బెంగాల్ అభివృద్ధి బాధ్యత తమపైనే ఉందని అన్నారు. రాష్ట్రంలో పోలింగ్‌ను శాంతియుతంగా నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, భద్రతా దళాలు, రాష్ట్ర అధికారులను అమిత్ షా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోందని అన్నారు. ఎందుకు ఓడిపోతున్నామో ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆత్మపరిశీలన చేసుకోని నాయకులు ఎప్పటికీ నిజమైన విజయాన్ని అందుకోలేరని అమిత్ షా అన్నారు.

## కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తెలియదు

మొదటిపేజీ తరువాయి – కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తనకు తెలియదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారని, అలా హింసించడం తనకు తెలియదని అన్నారు. వారిలా డ్రగ్స్ తీసుకోవడం కూడా తనకు తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ రేస్ కేసు, విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి చేయడం తమకు తెలియదని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే పరిస్థితులు మరోలా ఉంటాయని హెచ్చరించారు. వారి అహంకారం వల్లనే కేసీఆర్ ఓడిపోయి ఫామ్ హౌస్?కు పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నప్పటికీ కేటీఆర్‌లో మార్పు రావడం లేదని వ్యాఖ్యానించారు. పరేడ్ మైదానంలో ఈ నెల 10వ తేదీన జరగబోయే ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం వేల కోట్ల రూపాయల నిధులు ఇస్తోందని అన్నారు. కేంద్ర నిధులతో తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. కేంద్రం నిధులివ్వకపోతే తెలంగాణ అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి కోసం మేం ఢిల్లీ నుంచి నిధులు తెస్తుంటే, కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఇక్కడి నిధులను అధిష్ఠానానికి పంపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్ము ఉపయోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోదీ తెలంగాణ అభివృద్ధి కోసమే వస్తున్నారని బండి సంజయ్ అన్నారు.c

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన

మొదటిపేజీ తరువాయి – పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి – విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది. ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ఎవ్ం.ఖజూంఎష్త్రవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## పుతిన్ హత్యకు కుట్ర

మొదటిపేజీ తరువాయి – అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన నేతలలో పుతిన్ ఒకరు. రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ (ఎఫ్ఎస్ఓ) ఆయనను 24 గంటలూ ఒక కవచంలా కాపాడుతుంది. మాస్కో అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ ప్రైవేట్ నివాసం వద్ద పుతిన్ పై హత్యాయత్నం జరిగింది. అయితే భద్రతా కారణాల రీత్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదు. హత్యాయత్నం నేపథ్యంలో, పుతిన్ భద్రతను భారీగా పెంచారు. ఈ కుట్ర నేపథ్యంలో పుతిన్ తన బహిరంగ పర్యటనలను పూర్తిగా తగ్గించుకున్నారు. యుద్ధ పర్యవేక్షణ కోసం ఆయన ఎక్కువ సమయం అత్యాధునిక సౌకర్యాలున్న భూగర్భ బంకర్లలోనే గడుపుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. పుతిన్ ఉండే ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలపై పూర్తి నిషేధం విధించారు. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు నుంచి తప్పించుకోవడానికి మాస్కో నది వెంబడి భారీగా భద్రతా బలగాలను మోహరించారు. రష్యా వర్గాలు ఉక్రెయిన్‌పై ఆరోపణలు చేస్తున్నప్పటికీ, అటు అమెరికా, ఇటు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సంస్థలు ఈ వార్తలను తోసిపుచ్చాయి. పుతిన్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం వల్ల కలిగే అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇలాంటి కుట్రలకు తాము పాల్పడలేదని వారు వాదిస్తున్నారు. గతంలో కూడా పుతిన్‌పై కనీసం ఐదు నుంచి ఆరు సార్లు హత్యాయత్నాలు జరిగినట్లు చరిత్ర చెబుతోంది.

## హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి – ఇరాన్ దాడి చేసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం సంచలన ఆరోపణలు చేశారు. శాంతి ఒప్పందంపై ఇరాన్ వెంటనే నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత హింసాత్మకంగా, తీవ్రంగా బదులిస్తామని హెచ్చరించారు. ఇరాన్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయని ట్రంప్ ప్రకటించిన 24 గంటల్లోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు, చిన్న పడవలతో దాడికి ప్రయత్నించిందని, అయితే తమ నౌకలకు ఎలాంటి నష్టం జరగలేదని ట్రంప్ తెలిపారు. అమెరికా బలగాలు జరిపిన ప్రతిదాడిలో ఇరాన్ దళాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆయన పేర్కొన్నారు. "ఒప్పందంపై త్వరగా తేల్చకపోతే భవిష్యత్తులో వారిని మరింత తీవ్రంగా దెబ్బతీస్తాం" అని ట్రంప్ హెచ్చరించారు. అయితే, ఈ దాడిని "మృదు స్పర్శ (లవ్ ట్యాప్)" అని అభివర్ణించడం గందరగోళానికి దారితీసింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఇప్పటికీ అమల్లో ఉందని ఆయన చెప్పడం గమనార్హం. మరోవైపు, అమెరికా ఆరోపణలను ఇరాన్ ఖండించింది. అమెరికానే కాల్పుల విరమణను ఉల్లంఘించి తమ నూనె ట్యాంకర్ సహా రెండు నౌకలపై దాడి చేసిందని ఇరాన్ ఆరోపించింది. దానికి ప్రతిస్పందనగానే తాము అమెరికా నౌకలను లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో టెహ్రాన్, బందర్ అబ్బాస్ వంటి నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. దీంతో ఇరు దేశాల మధ్య నెలకొన్న తాత్కాలిక ప్రశాంతతకు తెరపడి, యుద్ధ వాతావరణం నెలకొంది.

## జగన్ పాలనను ఏపీ ప్రజలే తిరస్కరించారని ఎద్దేవా

మొదటిపేజీ తరువాయి – యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గవర్నర్ వ్యవస్థపై స్పందించారు. తమిళనాడులో టీవీకే అధినేత విజయ్‌ని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించే విషయంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అనుసరిస్తున్న తీరుపై వస్తున్న విమర్శలను మంత్రి తిప్పికొట్టారు. గవర్నర్ విజయ్‌ని ఇబ్బంది పెడుతున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని, ఆయన పూర్తిగా రాజ్యాంగ నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తులు నిబంధనల ప్రకారమే నడుచుకుంటారని ఆయన పునరుద్ఘాటించారు. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ సాధించిన విజయం వెనుక జగన్ ఫొటో ఉందంటూ వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని మంత్రి హాస్యాస్పదంగా అభివర్ణించారు. సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రజలే జగన్ పాలనను తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేశారని, అలాంటిది పొరుగు రాష్ట్రంలో ఆయన ప్రభావం ఉంటుందనుకోవడం భ్రమ అని ఎద్దేవా చేశారు. "బోర్డర్ దాటితే జగన్‌ను ఎవరైనా గుర్తుపడతారా?" అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ఎన్నికల్లో మాజీ మంత్రి రోజా డీఎంకే తరఫున ప్రచారం చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ ఓటమి ఖాయమని, డీఎంకే పరాజయం పాలవ్వడమే దీనికి నిదర్శనమని విమర్శించారు. ఏపీలో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నేతలు ఇంకా తమ తీరు మార్చుకోలేదని ఆయన మండిపడ్డారు.

# 'నేను కాదు మనం' అనే స్ఫూర్తితో పనిచేయాలి



మొదటిపేజీ తరువాయి – అమరావతిలో రెండు రోజుల పాటు జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ శుక్రవారం ముగిసింది. సుమారు 22 గంటల పాటు సాగిన ఈ మారథాన్ సమావేశాల్లో కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై సమీక్షించారు. ముగింపు ఉపన్యాసంలో రాష్ట్ర సాగునీటి రంగంపై కీలక ప్రకటన చేస్తూ, 25 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దిష్ట గడువులోగా పూర్తిచేసేందుకు ఉద్దేశించిన 'ఇరిగేషన్ క్యాలెండర్'ను విడుదల చేశారు. పాలనలో టీమ్ వర్క్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. "నేను అనే అహం వీడి, మనం అనే భావనతో కలిసికట్టుగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. మన పాలన పూర్తిగా పౌర కేంద్రంగా (సిటిజెన్ సెంట్రిక్) ఉండాలి. నేను ప్రతి సోమవారం ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలు వింటున్నాను. ఇకపై మీరు కూడా ప్రతి శుక్రవారం ఒక నియోజకవర్గానికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలి" అని అధికారులను ఆదేశించారు. అత్యుత్తమ పాలనా విధానాలను అధ్యయనం చేసేందుకు మంత్రుల బృందాన్ని సింగపూర్ పంపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

### అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని, కనీస అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాష్ట్రంలో రహదారులు, వీధిదీపాలు, మురుగునీటి పారుదల వంటి మౌలిక వసతులను మెరుగుపరచడంపై దృష్టి సారించాం. పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు 'పీ4' (ప్రజలు, ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం" అని వివరించారు. ప్రజలపై విద్య, వైద్యం, విద్యుత్ భారాన్ని తగ్గించేలా అధికారులు చొరవ చూపాలని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. తాము నిర్వహించే సమీక్షలు, సమావేశాలన్నీ పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసమేనని గుర్తుంచుకోవాలన్నారు.

### పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి బ్రాండ్ ఇమేజ్

రాష్ట్ర ప్రభుత్వ పారదర్శక విధానాల వల్ల గత 23 నెలల్లో నెలకు లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీనివల్ల 24 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. "ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ కారణంగానే పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే ఇవి సాధ్యమవుతాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి" అని ఎస్పీలకు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని, వాటిని క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా (గ్రౌండింగ్) చూసే బాధ్యత కలెక్టర్లు, ఎస్పీలు తీసుకోవాలని ఆదేశించారు. గూగుల్, రిలయన్స్ వంటి డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వస్తున్న పెట్టుబడులు రాష్ట్ర భవిష్యత్తుకు సంకేతమని అన్నారు.

### లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ... మౌలిక సదుపాయాల కల్పన

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు తెలిపారు. "రాష్ట్రంలో రూ.1.03 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకు నాలుగు లైన్ల రైల్వే ట్రాక్ రాబోతోంది. రూ.10 వేల కోట్లతో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నాం. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఏపీ దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుంది," అని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తికి భూసేకరణ వంటి అంశాలను కలెక్టర్లు చొరవ తీసుకుని పరిష్కరించాలని సూచించారు.

### సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం.. ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల

రాష్ట్ర జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. "పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణా డెల్టాకు, విశాఖ పరిశ్రమలకు నీరందిస్తాం. ఈ ఏడాది వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయబోతున్నాం. నేరడి బ్యారేజ్ పనులు కూడా ఈ ఏడాదే ప్రారంభిస్తాం. ఉత్తరాంధ్రలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే రెండేళ్లలో, రాయలసీమలో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ఇందులో భాగంగా 25 ప్రాధాన్యతా ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్నాం" అని తెలిపారు. గుంటూరు ఛానల్, తుంగభద్ర, కాటన్ బ్యారేజ్ గేట్ల మరమ్మతులు కూడా ఇందులో భాగంగానే పూర్తి చేస్తామని చెప్పారు.

### అందరికీ ఇళ్లు.. సంక్షేమ పథకాల పటిష్ఠ అమలు

సంతృప్త స్థాయిలో అందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు, డిసెంబర్ నాటికి మరో 2.38 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి వాటిని క్రమబద్ధీకరించాలి. 22ఏ భూముల సమస్యలను వచ్చే కలెక్టర్ల సమావేశంలోగా పరిష్కరించాలి" అని ఆదేశించారు. బుడగజంగాలకు ఎస్సీలకు వర్తించే ప్రయోజనాలను (ఉద్యోగాలు మినహా) అందించాలని, బీసీ రిజర్వేషన్ల కోసం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ తీసుకురావాలని, జాతీయ, అంతర్జాతీయ విద్య కోసం పావలా వడ్డీకే రుణాలు అందించాలని సూచించారు. అధికారులు టాస్క్ ఫోర్స్‌గా ఏర్పడి, ఉత్తమ పద్ధతులను అవలంబిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది

మొదటిపేజీ తరువాయి – అన్నారు. కొడంగల్‌లో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌలతాబాద్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ శాసనసభ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు. ప్రతి గ్రామంలో చిన్న సమస్యలు, బేదాభిప్రాయాలు ఉంటాయని, అవన్నీ పక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా ఉండాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని చాలామంది నాయకులు కలలు కన్నారని అన్నారు. కానీ వివిధ కారణాల చేత పలుమార్లు వాయిదాపడుతూ వచ్చిందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో తలపెట్టిన పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు చదువుకోవడానికి కొడంగల్ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అందరూ కొడంగల్ వచ్చేలా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని అన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌కు కూడా సూత్రప్రాయంగా అనుమతులు తెచ్చుకున్నామని అన్నారు. ఇక్కడ అపారమైన సున్నపురాయి ఉందని తెలిపారు. టేకులగోడు ప్రాంతంలో పెద్ద ఎత్తున సిమెంట్ పరిశ్రమకు అన్ని అనుమతులు ఇచ్చామని అన్నారు. రాబోయే ఆరేళ్లలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణం జరిగితే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. పెద్ద ఇండస్ట్రియల్ పార్కును లగచర్ల దగ్గర నిర్మిస్తున్నట్టు చెప్పారు. కోస్గి నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 300 అడుగుల రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు.

# అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్

మొదటిపేజీ తరువాయి – పదవికి రాజీనామా చేసేందుకు మమతా బెనర్జీ నిరాకరించడంతో గవర్నర్ ఆర్.ఎన్. రవి శాసనసభను అధికారికంగా రద్దు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ గడువు గురువారం అర్ధరాత్రితో ముగియనున్న నేపథ్యంలో రాజ్‌భవన్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(2)(బి) ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, మే 7 నుంచి శాసనసభను రద్దు చేస్తున్నట్లు గవర్నర్ తన ఉత్తర్వులలో స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని మమతా బెనర్జీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ రాజకీయ వివాదం న్యాయస్థానాలకు చేరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### రాజ్యాంగం ఏం చెబుతోంది?

ప్రస్తుత పరిస్థితులపై రాజ్యాంగ నిపుణులు స్పష్టతనిస్తున్నారు. విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీకి చెందిన స్వప్నిల్ త్రిపాఠి ఎన్డీటీవీకి ఈ విషయంపై వివరణ ఇచ్చారు. ఆర్టికల్ 174(2)(బి) కింద అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత మంత్రిమండలికి రాజ్యాంగబద్ధమైన పునాది ఉండదని ఆయన తెలిపారు. "ఇటువంటి పరిస్థితుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తాత్కాలికంగా ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా మాత్రమే కొనసాగే అవకాశం ఉంటుంది. అది కూడా గవర్నర్ కోరితేనే సాధ్యం. ఇది కేవలం రాజ్యాంగ సంప్రదాయం మాత్రమే. కచ్చితమైన నిబంధన కాదు. ఈ పరివర్తన దశను నిర్వహించడంలో గవర్నర్‌కు పూర్తి విచక్షణాధికారం ఉంటుంది" అని ఆయన వివరించారు. మమతా బెనర్జీ రాజీనామాకు నిరాకరించడం వల్ల రాజ్యాంగపరంగా యథాతథ స్థితిలో ఎటువంటి మార్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి దశలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలలో మెజారిటీ ఉన్న నాయకుడిని ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆహ్వానించాల్సి ఉంటుంది.

### మమత ముందున్న మార్గాలు

ప్రస్తుతానికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు మమతా బెనర్జీకి రాజ్యాంగబద్ధంగా ఎటువంటి ఆస్కారం లేదు. ప్రభుత్వం సమష్టిగా బాధ్యత వహించాల్సిన శాసనసభే ఉనికిలో లేనప్పుడు, సీఎం పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉండదు. ఎన్నికైన ఎమ్మెల్యేల మద్దతుతోనే ముఖ్యమంత్రికి ప్రజాస్వామ్యబద్ధమైన అధికారం లభిస్తుంది. అసెంబ్లీ రద్దవడంతో ఆ అధికారం కోల్పోయినట్లే అవుతుంది. ఒకవేళ ఎన్నికల ప్రక్రియ లేదా ఫలితాలపై ఏవైనా అభ్యంతరాలుంటే, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం 'ఎన్నికల పిటిషన్' ద్వారా సవాలు చేయడమే సరైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పిటిషన్‌ను సంబంధిత హైకోర్టులో దాఖలు చేసి, నిర్దిష్ట నియోజకవర్గంలో చట్ట ఉల్లంఘన జరిగిందని నిరూపించాల్సి ఉంటుంది.

# విజయ్ తో పాటు 107 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే



మొదటిపేజీ తరువాయి – విజయ్ గెలుపు) సాధించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటు విజయ్ కు అందని ద్రాక్షగా మిగిలిపోయే అవకాశాలు ఉన్నాయి. 118 మంది ఎమ్మెల్యేల జాబితాను సమర్పిస్తేనే ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతిస్తానని గవర్నర్ చెప్పడం ఆ పార్టీకి, తమిళనాడులోని కోట్లాది మంది ఓటర్లకు శరాఘాతమే. ఇదే అదనుగా, తమిళనాడులో దశాబ్దాల రాజకీయ వైరం ఉన్న ఓల్డ్ గ్రాండ్ ద్రవిడియన్ పార్టీలు డీఎంకే, అన్నాడీఎంకే అధికారం కోసం చేతులు కలిపేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. అధికారం కంటే కూడా... రాష్ట్రంలో మూడో రాజకీయ శక్తిగా విజయ్ పార్టీ ఎదగకుండా నిలువరించడమే ఈ పార్టీల ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో విజయ్ చేసిన ప్రకటన దేశ వ్యాప్తంగా చర్చను లేవనెత్తింది. తమను కాదని డీఎంకే లేదా అన్నాడీఎంకే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నిస్తే తమ పార్టీకి చెందిన 107 మంది ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని టీవీకే హెచ్చరించింది. ఈ నిర్ణయం అమలులోకి వస్తే తమిళనాడులో రాజ్యాంగ సంక్షోభం తలెత్తడం ఖాయంగా కనిపిస్తోంది. భారత రాజ్యాంగంలోని అధికరణ 190 ప్రకారం, ఒక ఎమ్మెల్యే తన రాజీనామా లేఖను నేరుగా స్పీకర్‌కు సమర్పించాలి. అయితే, ఈ రాజీనామాలు స్వచ్ఛందంగా ఇచ్చారా? లేక ఏదైనా ఒత్తిడితో ఇచ్చారా? అనేది స్పీకర్ క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. 107 మంది ఎమ్మెల్యేలు ఒకేసారి రాజీనామా చేయడం అనేది భారత ప్రజాస్వామ్య చరిత్రలో అసాధారణమైన విషయం. ఒకవేళ స్పీకర్ ఈ రాజీనామాలను ఆమోదిస్తే, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఆ 107 నియోజకవర్గాలకు ఆరు నెలల లోపు ఉపఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అవుతుంది. అసెంబ్లీలోని మొత్తం 234 స్థానాల్లో సగానికి దగ్గరగా ఉన్న ఈ నియోజకవర్గాలకు ఉపఎన్నికలు జరపడం అంటే అది దాదాపుగా ఒక మినీ అసెంబ్లీ ఎన్నికతో సమానం. ఎన్నికల కమిషన్‌కు ఇది ఒక భారీ సవాలుగా మారుతుంది. అప్పటివరకు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడే పరిస్థితి లేకపోతే, రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందనే కారణంతో గవర్నర్ ఆర్టికల్ 356 కింద రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేసే అవకాశం ఉంటుంది. దీనివల్ల అధికారం మొత్తం కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఇదే జరిగితే తమిళనాడు వంటి రాష్ట్రంలో రాజకీయ సెగలు పుట్టడం ఖాయం. విజయ్ ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల మధ్య జరుగుతున్న తెరవెనుక చర్చలేనని తెలుస్తోంది. టీవీకే 108 స్థానాలు సాధించగా (విజయ్ రెండు చోట్ల గెలవడంతో ఒక సీటు ఖాళీ అవుతుంది, ఫలితంగా బలం 107 అవుతుంది), కాంగ్రెస్‌తో కలిపి వారి బలం 112కి చేరుకుంది. మ్యాజిక్ ఫిగర్ 118కి కేవలం 6 సీట్లు మాత్రమే తక్కువగా ఉన్న తరుణంలో.. ఇటు డీఎంకే, అటు అన్నాడీఎంకేలు కలిసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం కోసం ప్రయత్నిస్తున్నారనే వార్తలు టీవీకే క్యాంపులో ఆగ్రహాన్ని నింపాయి. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా తమను అడ్డుకుంటే, మళ్లీ ప్రజల వద్దకే వెళ్లి తేల్చుకోవడానికి సిద్ధమని విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఒకవేళ ఈ మూకుమ్మడి రాజీనామాలు గనుక జరిగితే, తమిళనాడు రాజకీయ చరిత్రలో ఇది మునుపెన్నడూ లేని ఒక విభిన్నమైన ఘట్టం అవుతుంది. గవర్నర్ తీసుకునే నిర్ణయం, ఎన్నికల కమిషన్ నిర్వహించే ఉపఎన్నికలు, ప్రజల నాడి.. ఇవన్నీ కలిసి తమిళనాడు భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అంటే ఏప్రిల్ 23న జరిగిన ఎన్నికల తీర్పుపై ఇది రెండోసారి ప్రజల అభిప్రాయాన్ని కోరడమే అవుతుంది.

అఖండ భూమి

శనివారం 09 - 05 - 2026

## జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన వికాస్ స్కూల్ విద్యార్థులు

బీసీ గురుకుల ప్రవేశ పరీక్షల్లో జిల్లా ఫస్ట్ ర్యాంకులు కైవసం.







**మే 08 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం,ఆర్ సి ఇంచార్జ్ త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో వెల్లంపల్లిలోని వికాస్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి,జిల్లా స్థాయి ర్యాంకులతో సత్తా చాటారు.ఏప్రిల్ 12న జరిగిన ఈ ప్రవేశ పరీక్షలో పాఠశాల నుండి 60 మంది విద్యార్థులు హాజరుకాగా,ఏకంగా 54 మంది అత్యుత్తమ మార్కులతో సీట్లు సాధించి రికార్డు సృష్టించారు.ర్యాంకుల విజేతలు జి.కావ్య:94 మార్కులతో బాలికల విభాగంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించగా,ఎన్. గౌతమి 92 మార్కులతో జిల్లా రెండవ ర్యాంకు సాధించగా, బి.సాత్విక్:90 మార్కులతో బాలుర విభాగంలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించారు.పేద విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి వారిని గురుకులాల వంటి ఉచిత రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు పంపించటమే లక్ష్యంగా గత 20 సంవత్సరాల నుండి వికాస్ స్కూల్ కృషి చేస్తోంది.ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులను,వారిని వెన్నంటి ఉండి తీర్చిదిద్దిన నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందాన్ని మరియు పాఠశాల యాజమాన్యాన్ని గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు మొగల్ బాబు మాతృమూర్తి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన తాటిపర్తి



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ మే 08 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం నాడు యర్రగొండపాలెం పట్టణంలోని ఆసిఫ్ నగర్లో వైస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు మొగల్ బాబు(బోరెవెల్స్)యొక్క తల్లి అనారోగ్యంతో మరణించగా, సమాచారం అందుకున్న నియోజకవర్గ వైసిపి శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ వారి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్నివిధాలా అండగా ఉంటామని ఓదార్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యం పట్ల జాగ్రత్త




**జి.మాడుగుల, మే 08 (అఖండ భూమి న్యూస్):** బాలికల ఆరోగ్యం ఎంతో జాగ్రత్త అవసరమని సి డి పి ఓ బాలచంద్ర మణి దేవి అన్నారు. మండలంలోని కుంబిడి సింగి పంచాయతీ గద్దె రాయి గ్రామంలో కిశోర వికాస కార్యక్రమము ఆమె నిర్వహించారు.బాలిక ఆరోగ్యం కోసం తల్లి దండ్రులు అంగన్వాడీ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.బాలికలో రక్తహీనాత నివారించడానికి కృషి చేయాలన్నారు.పోషకాహార ప్రాముఖ్యత, వ్యక్తి గత పరిశుభ్రత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

సూపర్ వైజర్ సుబ్బమ్మ..



**పుల్లల చెరువు మే 08 (అఖండ భూమి న్యూస్):** కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు మండలం మల్లపాలెం మెయిన్ సెంటర్లో గురువారం నిర్వహించిన సమ్మర్ క్యాంపెయిన్ సమావేశం ఆరోగ్య అవగాహన కార్యక్రమంగా ఘనంగా సాగింది. కిశోర బాలికలు, యువ బాలురకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ కిశోర బాలికల్లో అధికంగా కనిపిస్తున్న రక్తహీనత (అనీమియా) సమస్యపై ప్రత్యేకంగా చర్చించారు.రక్తహీనత వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, బలహీనత, చదువుపై ప్రభావం, భవిష్యత్లో తలెత్తే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఐరన్ సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పండ్లు వంటి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అలాగే బాలికలు మెన్సెస్ (పీరియడ్స్) సమయంలో పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్కిన్ల వినియోగం, సమయానికి మార్పిడి, ఇన్ఫెక్షన్ల నివారణ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.పీరియడ్స్ సమయంలో భయాలు, అపోహలకు లోనుకాకుండా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నులిపురుగుల నివారణపై కూడా బాలబాలికలకు అవగాహన కల్పిస్తూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, సమయానికి డీ-వార్మింగ్ మాత్రలు వాడటం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతే మంచి ఆరోగ్యానికి మూలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది ఎం. విజయలక్ష్మి, డి. హెంద్రి కుమారి పాల్గొన్నారు.

## కిశోరవికాసం వేసవి శిక్షణాతరగతులు



**యర్రగొండపాలెం,) మే 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి గ్రామంలో శుక్రవారం నాడు కిశోరవికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎనిమియా పోషకాహారం గురించి కిశోరబాలికలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం ఐసిడియస్ సీడీపీఓ హేమలత భాస్కర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ కిశోర బాలికలు తీసుకోవలసిన పోషకాహారం గురించి రక్త హీనత నివారణకు ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అలాగే శరీరమునకు వ్యాయామము అవసరమని, సమతుల ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కిశోర బాలికలకు 12గ్రాముల రక్త శాతం ఖచ్చితంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోయలపల్లి సెక్టార్ సూపర్ వైజర్ ఏ. పద్మజ,ఎయన్ఎం అనిత,మహిళా పోలీస్ మాధవి,అంగన్వాడీ కార్యకర్తలు టీ.సుబ్బమ్మ,జి. రమణమ్మ,కే.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

బాల్య వివాహాలు అరికట్టాలి.

రూరల్ సీఐ పులి శేఖర్.



**తుగ్గలి మే 08 (అఖండ భూమి న్యూస్):** మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తోందని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, దాడులు, బాల్య వివాహాల వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ సీఐ పులి శేఖర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంటుందని వివరించారు. సమాజ అభివృద్ధికి మహిళల విద్య, భద్రత ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు తీసుకొచ్చిందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలపై వేధింపులు, అనుమానాస్పద ఘటనలు, బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా యువత తప్పుదారి పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. బాలికలు ధైర్యంగా ముందుకు రావాలని, ఎలాంటి సమస్య వచ్చినా పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలిపారు. మహిళల రక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు పోలీసులు తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా సంఘాలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై ఎన్.సి. మల్లికార్జున, ఏపిఎం రాధాకృష్ణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా, టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, మిద్దె రవి యాదవ్ ,సంఘాల బాలన్న ,సంఘాల కృష్ణ, హోటల్ మల్లీ, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన "ఉచిత కంటి వైద్య" శిబిరం!

91మందికి కంటి ఆపరేషన్లు,868 మందికి వైద్య పరీక్షలు.





**పత్తికొండ మే8 అఖండ భూమి న్యూస్:** పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశా లలో పూర్వ విద్యార్థులు,యువ స్పంద న సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉ చిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా ముగిసిందని పూర్వ విద్యార్థులు అడ్వ కేట్ సురేష్ కుమార్,సీనియర్ లెక్చరర్ వీరేశప్ప తెలిపారు.శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం యందు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి సల హాలు,సూచనలను ఆసుపత్రి నిర్వాహ కులు అరుల్ అందించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్, చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో అ త్యాధునిక పరికరాలతో తొమ్మిది రోజు ల నుండి కంటి వైద్య పరీక్షలు మరియు కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని పే ర్కొన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి పత్తికొండ డివిజన్ చుట్టుపక్కలే కాక క ర్నూలు,ఆదోని,ఎమ్మిగనూరు, మంత్రా లయం.డోన్,గుంటకల్ చుట్టుపక్కల గ్రా మాలతో పాటు రాయచుర్ నుండి అధి క సంఖ్యలో ప్రజలు వచ్చారని పేర్కొ న్నారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 86 8 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, 91 మందికి కంటి ఆపరేషన్లను డాక్టర్ నివేదిత, డాక్టర్ సెమిమేరీ లు చేశారని వివరించారు.కంటి ఆపరేషన్లకు వచ్చిన ప్రజలకు డిటైర్డ్ టీచర్ ఏ.వరలక్ష్మి, మా ర్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ప్రమోద్ కు మార్ రెడ్డి,డాక్టర్ ఇలియాస్ భాష, వివి ఆర్ గ్రాండ్ లాడ్జి ప్రొప్రైటర్ నాగరాజు, టీచర్ పందికోన మహేష్ లు అన్నదా నం నిర్వహించారు. కంటి ఆపరేషన్లు చే యించుకున్న ప్రతి ఒక్కరూ శనివారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూని యర్ కళాశాల దగ్గరకు రావాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మన్న,సెక్రటరీ నాగరాజు,సభ్యులు మ ధు,రమేష్,గిరి,రాజేశ్వరి,వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే

కఠిన చర్యలు తప్పవు అన్న ఎస్ఐ

వై. తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో పలు గ్రామాలలో గతంలో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడుతూ యువతను చెడు మార్గంలో నడిపిస్తూ కాయిన్స్ గేమ్స్ లో పట్టుబడిన పులి పట్టాలు తండ్రి సింహాచలం వయసు 29 సంవత్సరములు కోటవురట్ల మండలం పాములు వాక గ్రామం అనే వ్యక్తిపై గతంలో నాతవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది అనంతరం నాతవరం తాసిల్దారి సమక్షంలో సత్ప్రవర్తన కోసం ఆరు నెలలు బైండ్ వార్ చేయడం జరిగినది అయితే ఇటీవల మళ్ళీ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ జూదం ఆడుతూ ఆడిస్తూ పట్టుబడిన పులి పట్టాలను గతంలో తాసిల్దార్ గారి ముందు ఇచ్చిన సత్ప్రవర్తన బైండ్ వరును ఉల్లంఘించినందున జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శుక్రవారం నాతవరం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం ఎల్ సి సి సమావేశంలో ప్రత్యేక అధికారిని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మంగ వేణి ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ తాసిల్దార్ ఓ. చందన లేఖ సమక్షంలో హాజరు పరిచి సంబంధిత రికార్డులను పరిశీలించి బాండ్ ఫోర్ టీచర్ చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది దాంతో బాండు విలువ 50 వేల రూపాయలు జరిమానాగా విధించగా అతను చలానా ద్వారా ప్రభుత్వానికి జరిగినది అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు నాతవరం మండలానికి చెందిన చిట్టిబాబు తండ్రి సాంబశివరావు వయసు 45 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం నాతవరం వైఎస్ఆర్ కాలనీ నివాసి యువతను చెడుదారిలో కి నడిపిస్తూ అసాంఘిక కార్యక్రమాల నిర్వహిస్తున్నందున అతనిని కూడా శుక్రవారం తాసిల్దార్ ముందు హాజరు పరచగా ఆరు నెలలు సత్ప్రవర్తన బైండ్వర్తోపాటు లక్ష రూపాయలు విలువగల బండ్లను కూడా చేయడం జరిగిందని వారు తెలిపారు ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలిగి ఉండాలని లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# అంగన్వాడీ కేంద్రాలలో అవకతవకలపై. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.విజయకి.బీజేపీ వినతిపత్రం సమర్పణ



**పత్తికొండ మే 08 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప త్తికొండ మండలంలోని కొన్ని అంగన్వా డీ కేంద్రాలలో జరుగుతున్న అవకతవ కలు,నిర్లక్ష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్,పి. విజయకి శు క్రవారం వినతిపత్రం సమ ర్పించారు పత్తికొండ బీజేపీ మండల అ ధ్యక్షుడు కరణం నరేష్ మాట్లాడుతూ, పత్తికొండ మండలంలోని కొన్నిఅంగన్వా డీ కేంద్రాలు గత 5 నెలల నుంచి నిర్దిష్ట సమయాలకు తెరవడం లేదని కేంద్రాల్లో టీచర్లు లేకుండా ఆయాలకే బాధ్యతలు అప్పగించి వెళ్లిపోతున్నారని ఆరోపిం చారు.గర్భిణీలు,బాలింతలు,చిన్నారు లకు ప్రభుత్వం అందిస్తున్న బాల సంజీ వని కిట్టు,బాలామృతం.అన్ని రకాల పౌ ష్టికాహారం సక్రమంగా పంపిణీ కావడం లేదని,రికార్డుల్లో కూడా తారుమారులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అలా గే కొంతమంది అంగన్వాడీ సిబ్బంది వి ధులను పక్కనపెట్టి,సెలవులు పెట్టకుం డా రాజకీయ కార్యక్రమాలలో పాల్గొంటు న్నారని,సూపర్వైజర్లు మరియు సంబం ధిత అధికారులు సరైన పర్యవేక్షణ చే యడం లేదని అందుకే కిందిస్థాయి సి బ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహ రిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికే ఎ మ్మార్వోకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చ ర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.అంగన్వాడీ కేంద్రాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవా లని బీజేపీ డిమాండ్ చేసారు.అంగన్వా డీలు విధులకు హాజరుకాని సిబ్బంది, రాజకీయాల్లో పాల్గొంటున్న టీచర్లు మరి యు ఆయాలపై విచారణ చేపట్టాలని, పత్తికొండ ఐసిడిఎస్ కార్యలయ అధికా రులు,సిబ్బంది పై చర్యలు తీసుకోవాల ని కోరారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సమయపాలన కచ్చితంగా అమలు చే సి,బాల సంజీవని కిట్టు,బాలామృతం, అన్ని రకాల పౌష్టికాహార పంపిణీ పార దర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవా లన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోదిపల్లి మలతి, తది తరులు పాల్గొన్నారు.

# అమలింగేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు



**మాచవరం మే 08 (అఖండ భూమి న్యూస్):** దాచేపల్లి మండలంలోని తంగెడ గ్రామంలో నూతన అమలింగేశ్వరస్వామి మరియు వీరకంఠమడేలయస్వామి దేవాలయాలు నిర్మించారు అమలింగేశ్వరస్వామి దేవాలయం 2016 కృష్ణ పుష్కరాలు సందర్భంగా అప్పటి ప్రభుత్వం నిర్మాణం చేపట్టి పూర్తి చేసారు వీరకంఠమడేలయస్వామి దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణిట్రస్టు ద్వారా నిర్మాణం చేసారు. గత నెల 23 వ తారీకున ఆయా దేవాలయాలు ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు దానిలో భాగంగా ప్రతిష్ట జరిగి పదహారు రోజులు సందర్భంగా పదహారు రోజ అంటే ఏమిటి , ఆధ్యాత్మికంగా పదహారు సంఖ్య సంపూర్ణత్వం, (పూర్ణత్వానికి)ఐశ్వర్యం మరియు దైవిక కృపకు చిహ్నంగా పరిగణించబడుతుంది అన్ని వేద పూరాణాలు చెబుతుంది దేవ మానవ శుభ కార్యక్రమము అయినా తర్వాత నిర్వించే క్రతువే పదహారు రోజులు సందర్భంగా ఆయా దేవాలయాలో అమలింగేశ్వరస్వామి మరియు వీరకంఠమడేలయస్వామి వార్లుకి గణపతిపూజ పుణ్యావాచణం వివిధ సుగంధ ద్రవ్యాలు తో మూలమూర్తులకు అభిషేకం ప్రత్యేక పూజలు అలంకరణ గ్రామ పౌరోహితులు బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయం కమిటీ సభ్యులు గ్రామ భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శంచుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# 'అభివృద్ధికి కీలకమైంది.... మెరుగైన రవాణా వ్యవస్థే : ప్రత్తిపాటి

**ఎంపీ లావుతో కలిసి రూ.60 లక్షలతో నిర్మించిన మెటల్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే.**





**చిలకలూరిపేట మే 08 (అఖండ భూమి న్యూస్):** గ్రామాలైన, దేశమైన వేగంగా అభివృద్ధి చెందాలంటే మెరుగైన రవాణా వ్యవస్థే కీలకమని, గ్రామీణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకం, విశ్వాసం చూరగొందని శాసనసభ్యులు ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం వారు ఇరువురూ నాదెండ్ల మండలంలో పర్యటించారు. రూ.60 లక్షల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో కేశాను పల్లి నుంచి నాదెండ్ల వరకు మల్లాయపాలెం మీదుగా వేసిన నూతన మెటల్ రోడ్డును ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు గ్రామస్తులతో సమావేశమై ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

**పల్లె పండుగతో పవన్ కల్యాణ్ గ్రామీణ రోడ్ల రూపురేఖలు మార్చారు**

పల్లె పండుగ కార్యక్రమంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో గ్రామీణ రోడ్ల రూపు రేఖలు మారిపోయాయని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు కేంద్రమిచ్చిన నిధుల్ని దుర్వినియోగం చేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటినీ సమర్థవంతంగా సద్వినియోగం చేసుకుంటున్నారని నేతలు పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు జయ ప్రసాద్, వజ్జ సింగయ్య, జయరాజు, దార్ల ఇన్నయ్య, దార్ల రాయన్న, అల్లం రామారావు, పునాటి కోటేశ్వరరావు, బండారుపల్లి మస్తాన్ రావు, చుండు అనిల్,

# 'డబుల్ ఇంజిన్ సర్కార్ లో డబుల్ డెవలప్ మెంట్ : ప్రత్తిపాటి

**సంక్షేమం.. అభివృద్ధిలో చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ విభిన్నమే: ఎంపీ లావు**

**రూ.20 లక్షలతో చేపట్టిన పార్క్ ఆధునికీకరణ పనులకు, రూ.23 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.**





**చిలకలూరిపేట మే 08 (అఖండ భూమి న్యూస్):** కూటమి సమగ్రతను కాపాడుతూనే డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి పట్టణంలో రూ.43 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత పట్టణంలోని 6వ వార్డులోని బింగి రామ్మూర్తి పార్క్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు అనంతరం 7వ వార్డులో రూ.23 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, శంకుస్థాపన చేశారు. అనంతరం ఇరువరు నాయకులు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్ తో ప్రజలకు కష్టాల నుంచి ఉపశమనం : ప్రత్తిపాటి**

కూటమి పార్టీల పరస్పర సహకారం, సమన్వయం ప్రజలకు, రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తోందని, ఎన్డీయే ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే, భావితరాలకు ఎనలేని ప్రయోజనాలు కలుగుతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ లో జరుగుతున్న డబుల్ స్పీడ్ డెవలప్ మెంట్, సమగ్ర పాలన వల్లే గత పాలకుల అసమర్థ పాలన.. కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు.

**సంక్షేమం అమల్లో చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ విభిన్నమే : ఎంపీ లావు**

గత పాలకులు విస్మరించిన అభివృద్ధిని.. నేడు చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని, ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ ప్రజలకు మేలైన సంక్షేమం, సుస్థిర అభివృద్ధిని అందిస్తున్నారని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు.

మౌలిక వసతుల కల్పన, సంక్షేమంలో చంద్రబాబు ఆలోచనవిధానం ఎప్పుడూ విభిన్నమేనని, రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా.. ఆర్థిక కష్టాలున్నా లెక్కచేయకుండా ప్రజల సంతోషానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలు అనుసరించేలా, అసూయ చెందేలా, కూటమి ప్రభుత్వ సుపరిపాలన కొనసాగుతోందని ఎంపీ చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు,మురకొండ మల్లిబాబు, షేక్ బాజీ, రత్న రెడ్డి, అరె మల్లి, సుభాని, గుదే వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, అధికారులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'స్త్రీ శక్తి.. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచింది : ప్రత్తిపాటి

**మహిళా సాధికారతలో కూటమి ప్రభుత్వానిదే పైచేయి**

**ఆర్టీసీ భారాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయింబర్స్ చేస్తోంది**

**చిలకలూరిపేట-శ్రీశైలం ఆర్టీసీ నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట మే 08( అఖండ భూమి న్యూస్);**స్త్రీ శక్తి పథకంతో మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని, వారి సాధికారతలో ఎప్పుడూ కూటమి ప్రభుత్వానిదే పైచేయి అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేట ఆర్టీసీ డిపోను సందర్శించి, ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలానికి ఏర్పాటు చేసిన నూతన బస్ సర్వీస్ ను లాంఛనంగా ప్రారంభించారు. చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి విభాగం గారు గతంలో తనను కలిసి శ్రీశైలానికి స్థానిక డిపోనుంచి బస్ సర్వీస్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారని, వారి కోరిక మేరకు డిపో మేనేజర్ తో మాట్లాడటం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ త్వరితగతిన స్పందించి శ్రీశైలానికి కొత్త సర్వీస్ ఏర్పాటుచేశారన్నారు. ఈ సర్వీస్ కు స్త్రీ శక్తి పథకం వర్తిస్తుందని, మహిళలు ఉచితంగానే శ్రీశైలం వెళ్లి, భ్రమరాంభ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు.

**చలివేంద్రం ప్రారంభం...**


ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ లో డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ప్రజా రవాణా వ్యవస్థ విభాగం సిబ్బంది, దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడంపై ప్రత్తిపాటి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమ్మినేని శంకర్ రావుని, డిపో సిబ్బందిని ఆయన అభినందించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు, డాక్టర్ కొమ్మినేని వీర శంకరరావు, కాకతీయ సేవ సమితి కార్యదర్శి బ్రహ్మానందం, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, డి.పి.టి.ఓ అజిత్ కుమారి, ఆర్టీసీ డీఎం వేణు, ధనలక్ష్మి చైర్మన్ పేర్ని వీరనారాయణ, చెరుకూరి కాంతయ్య, కంచర్ల శ్రీనివాసరావు, టి.యన్.టి.యు.సి నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "పచ్చి రొట్ట ఎరువులతో- రసాయనిక ఎరువుల వాడకాన్ని, తగ్గించుకొనవచ్చును:యన్. మోహన్ రావ






**గుంటూరు ( ఎబి నెట్వర్క్ )మే 08 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలోని నుదురుపాడు గ్రామంలో భూమాతను అధిక ఎరువుల బారి నుండి రక్షించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దాత్రి మాత బచావో అభయాన్ కార్యక్రమం పై రైతు సోదరలకు అవగాహన సదస్సు ఫిరంగిపురం మండలంలోని నుదురుపాడు గ్రామంలో జరిగినది, ఈ కార్యక్రమంలో గుంటూరు రెగ్యులర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ. యన్. మోహన్ రావు ,మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జే. వాసంతి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎన్ మోహన్ రావు మాట్లాడుతూ భూసారాన్ని కాపాడే బాధ్యత రైతులందరి మీద ఉందని, దీనికోసం గాను రైతులు తొలకరి వర్షాలు కురవకముందే సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, వానపాముల ఎరువు లాంటి సేంద్రియ ఎరువులను భూమిలో వేసుకొని కలియ దున్నిన యెడల భూసారం పెరగడమే కాకుండా రసాయనక ఎరువులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపినారు, అలాగే పశువుల ఎరువు వానపాముల ఎరువు తగు మోతాదులో దొరకని కారణంగా, పచ్చిరొట్ట ఎరువులైన జనుము,జీలుగా,పిల్లి పెసర లాంటి పచ్చిరొట్ట విత్తనాలు, తొలకరి వర్షాలు పడిన వెంటనే చల్లుకుని మొలకెత్తిన తర్వాత 40-45 రోజుల పూత దశలో వాటిని భూమిలో కలియదున్నాలని తెలిపారు,దీనివల్ల భూసారం పెరగటమే కాకుండా నీరు నిలుపుదల సామర్థ్యం నేలకు పెరుగుతుందని తెలిపినారు, అదే కాకుండా రసాయనిక ఎరువులు అధికముగా వాడడం వలన సూక్ష్మధాతు లోపాలు మరియు చీడపీడలు అధికంగా ఆశిస్తాయని, ఈ పచ్చిరొట్ట ఎరువుల వాడకం వలన మనం ఎరువులను తగ్గించి వాడు కొనవచ్చునని, అలాగే పచ్చిరొట్ట ఎరువులు వాడటం వలన సూక్ష్మధాతు లోపాలను మరియు కొంతవరకు చీడ పీడలు నివారించుకోవచ్చునని తెలిపినారు, అలాగే రసాయనిక ఎరువులు వాడుకునేటప్పుడు కూడా రైతులు విచ్చలవిడిగా యూరియా లాంటి నత్రజని ఎరువులను అధికముగా వాడుట వలన పైర్లు పచ్చగా కనపడతాయి కానీ వెంటనే చీడపీడలకు లోను అవుతాయని తెలిపినారు అలాగే భాస్వరం ఎరువులను అందరూ అన్ని రకాల పంటలకు దుక్కి మరియు దమ్ములో మాత్రమే తీసుకోవాలని, తరువాత వేసిన ఎడల అది పనిచేయకపోగా జింకు లోపాన్ని కలిగిస్తుందని తెలిపినారు, అలాగే పంట ఉత్పత్తుల నాణ్యత పెంచడం కొరకు కచ్చితంగా పొటాష్ ఏరువు సూచించిన మోతాదు మేరకు రెండు దపాలుగా వాడుకోవాలని తెలిపినారు. అలాగే ప్రకృతి వ్యవసాయం నీ కూడా రైతులు ప్రోత్సహించాలని తెలిపినారు, అందులో భాగంగా వ్యవసాయ శాఖ అందించు 20 రకాల విత్తనాల పి ఎం డి ఎస్ కిట్టును తొలకరి పడినప్పుడు భూమిలో వెదజల్లుకొని 30 రోజుల వ్యవధిలో దానిని పొలంలో కలియదున్నాలని తెలిపినారు, ఈ పిఎండిఎస్ కిట్టులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలలో 15 కేజీల సంచి 1500 రూపాయలకు దొరుకుతుందని తెలిపినారు, అలాగే ప్రకృతి వ్యవసాయం లో వాడే బీజామృతం, ఘనజీవామృతం ద్రవజీవామృతం వాడడం వలన కూడా గణనీయంగా ఎరువులు తగ్గించుకోవచ్చునని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి వాశాంతి మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే యూరియాను వాడాలని, పైరు మొత్తం మీద 3 సార్లు యూరియాని వాడాలని చెప్పారు,రైతులు ఫార్మర్ యాప్ ని తమ ఆండ్రాయిడ్ ఫోనెలలో ఇన్స్టాల్ చేసుకుని సమస్త వ్యవసాయ సమాచారాన్ని పొందవచ్చునని తెలిపారు, ప్రతి ఒక్కరైతు ఫార్మర్ x.ఙ ని పొందవలనని తెలిపారు, ఈ ఖరీఫ్ లో ఎరువులకి ఎటువంటి కొరత లేదని, రైతులందరూ తమ పట్టాతారు పాసు పుస్తకాలతో, పంటలు వేయగానే, విడతలు వారీగా ఎరువులు తీసుకొనవచ్చునని తెలిపారు, తరువాత వ్యవసాయ సహాయ సంచాలకులు యన్. మోహనరావు మరియు వ్యవసాయ సిబ్బంది ఫిరంగిపురం గ్రామంలోని మన గ్రోమోర్ కేంద్రన్ని తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు, మన గ్రోమోర్ సిబ్బంది రైతుల దగ్గర పాసు పుస్తకాల జెరాక్స్ కాపీలు తెడుకుని, విడతలవారీగా ఎరువులు ఇవ్వాలని చెప్పారు, ఈ కారు్క్రమంలో ాజూ సుభాని, ాూా సాంబశివరావు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన 54 వ శుక్రవారం సంతోషి మత ఒడి బియ్యం కార్యక్రమం







**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 08 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం ఎనిమిది వారం అనంతపురం నగరం చెరువు కట్ట మీద సంతోషి మాత దేవాలయంలో ఘనంగా జరిగిందిలిపెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు.అనంతరం సప్తమీ రోజున విశేషంగా సంతోషి మాత అమ్మవారికి ఒడి బియ్యం పెట్టీనారులి.ఒడి బియ్యం జరగని ఇద్దరు మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు ఆలయ నిర్వాకులు అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా ప్రభాకర్ గుప్తా నాగమణి నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారులి. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర,నరేష్ , శ్వేత రాఘవేంద్ర,భువన , నవజ్యోతి ,పల్లవి , పద్మ ,శ్రీదేవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి అందుకున్న మాచవరం పోలీస్ టీం



**మాచవరం మే 08 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి శు క్రవారం మాచవరం పోలీస్ టీం మరియు మాచవరం సూపర్ లెవెల్స్ టీం కోడి పడగా పోలీస్ టీం 99 పరుగులు చేసి సిరీస్లో గెలుపొందింది. ఈ సందర్భంగా పోలీస్ టీంకు మాచవరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పోక్సో కేసులో నిందితుడు రాయపూడి మరియ దాసు కు జీవిత ఖైదు...



**చిలకలూరిపేట మే 08 (అఖండ భూమి న్యూస్) :** 2019లో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ మైనర్ బాలికపై అఘాయిత్యం పోక్సో కేసులో నిందితుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. తన పెంపుడు కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు రాయపూడి మరియదాసు (రాజు) కు జీవిత ఖైదుతో పాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి షమ్మీ సుల్తానా పర్వీన్ తీర్పు వెలువరించారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు అమలవుతున్న ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. నాటి ఎస్.ఐ. బి. శివరామయ్య కేసు నమోదు చేయగా, సీఐలు వి.సూర్యనారాయణ, టి. వెంకటేశ్వర్లు దర్యాప్తును ముందుకు తీసుకెళ్లారు. ప్రస్తుత డీఎస్పీ ఎం. హనుమంతరావు, సీఐ రమేష్‌ల పర్యవేక్షణలో పోలీసులు పక్కా సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. దుర్గా ప్రసాద్ తన వాదనలతో నిందితుడికి శిక్ష పడటంలో ముఖ్య భూమిక పోషించారు. బాధితురాలికి న్యాయం చేకూర్చిన పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి

**గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి. ఎమ్మెల్యే యరపతినేని**







**మాచవరం మే 08 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త కలిసికట్టుగా పనిచేసే గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని గుణజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు శు క్రవారం పిడుగురాళ్ల నందమూరి తారక రామారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురజాల నియోజకవర్గ అభివృద్ధిపై క్లస్టర్ ఇంచార్జ్ మరియు కన్వీనర్లు టిడిపి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి ఒక్క పథకం యొక్క విలువను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చేయాలన్నారు అలాగే గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క పేదవాడికి అండగా ఉంటుందని ఆయన సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గంలోని మాచవరం పిడుగురాళ్ల దాచేపల్లి గురజాల మండలాల టిడిపి నాయకులు మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు



## మాచవరంలో విద్యుత్ అంతరాయం. ఏఈ శంకర్రావు

**మాచవరం మే 08 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో రెండవ శనివారం సందర్భంగా మాచవరం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ఎం శంకర్రావు శుక్రవారం తెలిపారు. మాచవరం సబ్ స్టేషన్ లోని లెవెన్ కె.వి ట్రాన్స్ఫారంలు మరమ్మత్తుల సందర్భంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని ఏఈ శంకర్రావు కోరారు

అఖండ భూమి
శనివారం 09 - 05 - 2026

## బాలికలు మానసిక దృఢత్వంతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు: ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీగౌరీ

-సీహెచ్.ఎర్రవరంలో ఘనంగా 'కిషోర్ వికాసం' కార్యక్రమం

-రక్తహీనత నివారణకు పోషకాహారం తప్పనిసరి అని వెల్లడి







**గొలుగొండ మే 08 (అఖండ భూమి న్యూస్):** బాలికలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉన్నప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీగౌరీ పేర్కొన్నారు. గొలుగొండ మండలం సీహెచ్.ఎర్రవరం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన 'కిషోర్ వికాసం' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యుక్తవయస్సులో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన అవగాహనతోనే అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా రక్తహీనత నివారణకు సమతుల్య పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ప్రతి బాలిక తన ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని, ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు సాగాలని ఆమె బాలికలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మరియు కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొలుగొండ ఎంపీడీవో కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు




**గొలుగొండ మే 08 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల అభివృద్ధి కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. మండలానికి వచ్చే ప్రజలు, ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో, మండల పరిషత్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాచవరం సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో జీవ ధ్వజస్తంభం ప్రతిష్ట







**మాచవరం మే 08 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని కిరాణా మర్చంట్స్ బజార్లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం జీవ ధ్వజస్తంభం మరియు ప్రసన్నాంజనేయ స్వామి వారి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం వారు పాల్గొని ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో శాంతి కల్యాణం నిర్వహించారు ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత మూడు రోజులుగా స్వామివారికి యజ్ఞాలు హోమాలు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ వేడుకలను జరుపుకున్నారు పలువురు దాతలు ధ్వజస్తంభం మరియు ప్రసన్నాంజనేయ స్వామి వారు మహా అన్నదానానికి సహాయ సహకారాలు అందించారు ఆలయ ప్రాంగణం మొత్తం జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అలాగే ధ్వజస్తంభం ప్రతిష్ట సందర్భంగా పద్మశాలి సంఘంలో ఆడపడుచులకు చీర సరే వడికట్టు బియ్యం పూలు పసుపు కుంకుమ గాజులు అందజేశారు ఈ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆలయ పూజారి కృష్ణ కాంతాచార్యులు,కృష్ణమాచార్యులు పలు దేవాలయాల పూజారులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం పట్ల నిర్లక్ష్యం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి కమిషన్ నోటీసులు

-ఆర్టీఐ నిబంధనలు పాటించని అధికారులపై ఆగ్రహం

-ప్రజా సంకల్ప వేదిక జిల్లా అధ్యక్షులు వీరబాబు




**గొలుగొండ మే 08 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై రాష్ట్ర సమాచార కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నియామకాలకు సంబంధించిన వివరాలను కోరుతూ దాఖలైన దరఖాస్తును పట్టించుకోకపోవడమే కాకుండా, అప్పీల్ చేసినా స్పందించకపోవడంపై కమిషన్ మంగళగిరి కార్యాలయం నుండి నోటీసులు జారీ అయ్యాయి. పౌర సమాచార హక్కును కాలరాస్తున్న అధికారుల తీరుపై ప్రజా సంకల్ప వేదిక జిల్లా అధ్యక్షులు దుల్లా వీరబాబు చేసిన ఫిర్యాదుతో ఈ విచారణకు తెరలేచింది.

**మే 15న విచారణకు హాజరు కావాలని ఆదేశంలి**

గతంలో సెక్షన్ 6(1) కింద ఉద్యోగ నియామకాల సమాచారం కోరగా, గడువు ముగిసినా అధికారులు వివరణ ఇవ్వలేదు. దీనిపై అప్పిలేట్ అథారిటీకి వెళ్లినా ఫలితం లేకపోవడంతో వీరబాబు సెక్షన్ 19(1) ద్వారా కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న కమిషన్, పౌర సమాచార అధికారి మరియు అప్పిలేట్ అధికారులు ఇరువురూ మే 15, 2026న పూర్తి రికార్డులతో తమ ముందు హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఫిర్యాదుదారుడికి కూడా తెలియజేయాలని కమిషన్ పేర్కొంది.

# తిరుమల గోశాలలకు 180 లారీల వట్టిగడ్డి తరలింపు: పరిపూర్ణానంద స్వామీజీ జెండా ఊపి ప్రారంభం

"జ్యోతుల నెహ్రూ ఆంధ్రకుచిన్న మోడీలా కనిపిస్తున్నారు"

- శ్రీ పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ ప్రశంస

"లారీలు తిరుగు ప్రయాణంలో కోటిలింగాలు తీసుకువస్తాయి" - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడి





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలోని కాపు సామాజిక భవనం వద్ద జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మరియు శ్రీ శ్రీనివాస ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుమల గోశాలలకు 180 లారీల వట్టిగడ్డిని తరలించే మహత్కార్యం ఘనంగా ప్రారంభమైంది. టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామీజీ గోపూజ నిర్వహించి, 180 వట్టిగడ్డి లారీలతో పాటు రెండు ఆవులను తిరుమల గోశాలలకు పంపే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ "భూమాత మనకు ఆహారం ఇస్తే, గోమాత తన పేడ, గోమూత్రం ద్వారా భూమాతకు ఆహారం, నీరు అందిస్తుంది. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించినట్టే. ప్రతి ఇంట్లో గోవును సంరక్షించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ప్రశంసిస్తూ "నెహ్రూ ఆంధ్రకు చిన్న మోడీలా కనిపిస్తున్నారు. గతంలో 38 లారీలు, ఇప్పుడు 180 లారీలు. రవాణా కోసమే దాదాపు రెండు కోట్ల రూపాయలు వెచ్చించి ఈ మహత్కార్యం చేపట్టారు" అని కొనియాడారు. సహకరించిన శ్రీనివాస ట్రస్ట్ నిమ్మకాయల సత్యనారాయణ, గడ్డిని సమకూర్చిన రైతులకు స్వామీజీ ఆశీస్సులు అందించారు. ఇదేవిధంగా 175 మంది ఎమ్మెల్యేలు ఇటువంటి కార్యక్రమాలు చేపడితే తిరుమలలో నెయ్యి కొనుగోలు చేసే పరిస్థితి ఉండదని సొంతంగా ప్రసాదంలోకి ఈ గోశాలలో నెయ్యి వాడుకోవచ్చని ఆయనకితాభించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ "ఈ కార్యక్రమం పరిపూర్ణానంద స్వామీజీ చేతుల మీదుగా జరగడం నా జన్మ ధన్యమైంది. గోసంరక్షణ కోసం స్వామీజీ అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ గోమాతను సంరక్షించాలి. వట్టిగడ్డి తీసుకెళ్లే ఈ లారీలు తిరుగు ప్రయాణంలో తిరుమల నుండి కోటిలింగాలను తీసుకువస్తాయి" అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, పైడిపాల సూరిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే రాజా, పరిమి బాబు, దాసరి సీతారామకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.


# వైభవంగా టీచర్ ప్రసాద్ -- ధరణి వివాహం

రాజకీయ, న్యాయ, ప్రజాప్రతినిధుల సందడిలో

బాట మీద వారి పెళ్లి వేడుక ఘనత

.ప్రముఖుల ఆశీస్సులతో కళకళలాడిన

తెర్నేకల్ వివాహ వేడుక



**దేవనకొండ 08 మే,(అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో బాట మీద కుటుంబానికి చెందిన మాజీ సర్పంచ్ రాజన్న అన్న కుమారుడు, ఉపాధ్యాయుడు టీచర్ ప్రసాద్ మరియు ధరణి వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, న్యాయవర్గ ప్రముఖులు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు హైకోర్టు జడ్జి నారాయణరెడ్డి, నిఖిలేశ్వర్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేసి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొత్తకాప సురేంద్ర రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే కుటుంబ సభ్యుడు బూసినె చంద్రశేఖర్, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కిట్టు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకప్ప, మాజీ ఉపసర్పంచ్ గిరిపోగు సత్యరాజు, మనోహర్, సందప్ప రాముడు, బెల్లందొడ్డి రాజు, బోయ హనుమంతు, బాటమీద మధు, భాస్కర్ బి., ఉప్పర చంద్రప్ప రాముడు తదితర ప్రముఖులు పాల్గొని వివాహ వేడుకను మరింత శోభాయమానం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు ఆశీస్సులు అందించారు. వివాహ మండపం విద్యుద్దీపాల అలంకరణలతో కళకళలాడగా, సంప్రదాయ వాతావరణంలో జరిగిన పెళ్లి తంతు అందరినీ ఆకట్టుకుంది. కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి సత్కరించారు. ప్రత్యేక విందు ఏర్పాట్లు కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, దేవనకొండ సీఐ వి. వేణుగోపాల్ మరియు పోలీస్ సిబ్బంది హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వేడుక ప్రశాంతంగా జరిగేలా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తెర్నేకల్ గ్రామంలో జరిగిన ఈ వివాహ వేడుక సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయ, సామాజిక, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపై కలిసి నూతన దంపతులకు ఆశీస్సులు అందించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ గా తీర్చిదిద్దుదాం. సీఐ రాజేష్

పిన్నెల్లి గ్రామంలో కార్డెన్ సర్చ్





**మాచవరం మే 08 (అఖండ భూమి న్యూస్):** డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎందుకు ముఖ్యంగా యువత నడుం బిగించాలని దాచేపల్లి సిఐ రాజేష్ అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు గురజాల డిఎస్పి పర్యవేక్షణలో మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో శు క్రవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటిని పరిశీలించారు గ్రామంలో ఏమైనా మారణాయుధాలు కలిగి ఉన్నారని ఈ చర్చి నిర్వహించామన్నారు అలాగే కొందరు ఈ గ్రామంలో డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని అందుకనే ఈ కార్డెన్ సర్చ్ ద్వారా గ్రామాన్ని జల్లెడ పట్టామన్నారు. అనంతరం బొడ్రాయి సెంటర్లో గ్రామస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రాజేష్ మాట్లాడుతూ గ్రామంలో సరైన దవపత్రాలు లేని 36 బైక్లను సీజ్ చేశామని వీటికి సంబంధించిన పత్రాలు చూపించాలని ఆయన సూచించారు నిషేధిత మత్తు పదార్థాలను అమ్మిన వాడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఒకప్పటి ఫ్యాక్షన్ గ్రామం పిన్నెల్లి లో పెను మార్పులు వచ్చాయని గ్రామస్తులందరూ ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని సిఐ సూచించారు అలాగే యువత ఆన్లైన్ బెట్టింగులు క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై వ్యతిరేకంగా కించపరిచే పోస్టులు పెడితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆన్లైన్లో ఓటీపీలు చెప్పాలని ఫైబర్ నేరగాళ్లు పలు నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి ఏవైనా జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు గ్రామాల్లో అక్రమ మద్యం గుట్కాలు మత్స్యపదార్థాలు అమ్మిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్డెన్ సర్చ్ కార్యక్రమంలో పిడుగురాళ్ల రూరల్ సీఐ వెంకటరావు దాచేపల్లి పిడుగురాళ్ల ఎస్సైలు మోహన్ పాపారావు పలు స్టేషన్ల నుండి సుమారు 50 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఒక్కసారిగా గ్రామంలోకి పోలీసులు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు : ప్రత్తిపాటి

మాంసం, కూరగాయల విక్రయదారులు వ్యర్థాలు రోడ్లపై వేయకుండా చూడండి

కాలువలు, రోడ్ల సహా ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిని ఉపేక్షించవద్దు

తాగునీటి సరఫరా.. రోడ్లు,డ్రైనేజ్ ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణలో రాజీ లేదు

వీధి దీపాలు పగలగొట్టేవారిపై ప్రత్యేక నిఘా పెట్టి, పోలీస్ కౌన్సిలింగ్ ఇప్పించండి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా వినతులపై ప్రత్తిపాటి స్పందన





**చిలకలూరిపేట మే 08 (అఖండ భూమి న్యూస్):** మాంసం, కూరగాయల విక్రయ దారులు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బంది కఠినంగా వ్యవహరించాలని, స్వచ్ఛ చిలకలూరిపేట : స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధన కోసం పద్ధతి మార్చుకోని వారిపై అవసరమైతే జరిమానాలు విధించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు పట్టణ ప్రజలు రోడ్లపై వేస్తున్న వ్యర్థాలతో సమస్యలు ఎదురవుతున్నాయని ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు.

**శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజ్ లనిర్మాణంపై దృష్టి పెట్టండి**


తాగునీటి సరఫరాను మెరుగు పరచాలని, తమ ప్రాంతాల్లో పాడైన సీసీ రోడ్ల స్థానంలో కొత్తవి నిర్మించాలని శివారు ప్రాంత వాసులు ప్రత్తిపాటిని కోరారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే, శివారు ప్రాంతాల్లో ఎక్కడెక్కడ రోడ్లు, డ్రైనేజ్ లు దెబ్బతిన్నాయో పరిశీలించి, అవసరమైన చోట కొత్తవి నిర్మించాలని, స్తంభాలు వీధిలైట్లు ఏర్పాటుచేయాలని, పట్టణ నడిబొడ్డున ఉండేవారితో సమానంగా శివారుప్రాంత ప్రజలకు అన్ని సౌకర్యాలు, భద్రత అందించాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అడ్డంకులు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని, శివారు కాలనీల ప్రజలకు కూడా స్వచ్ఛమైన నీరు అందించాల్సిన బాధ్యత అధికారులేదనని స్పష్టంచేశారు. కొందరు కావాలనే వీధిదీపాలను పగలగొట్టడం.. వెలగకుండా చేయడం చేస్తున్నారని, అటువంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి, అవసరమైతే పోలీస్ కౌన్సిలింగ్ ఇప్పించాలని ప్రత్తిపాటి సూచించారు.

**పద్ధతి మార్చుకోకుంటే జరిమానాలు విధించండి.**

చేపలు, ఇతర మాంస ఉత్పత్తులతో పాటు.. కూరగాయల విక్రేతలు, చిరు వ్యాపారులు రోడ్లపై వ్యర్థాలు వేయడం మానుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న చేపల మార్కెట్ పూర్తయితే, విక్రయదారులకు దుకాణాలు కేటాయిస్తామని, అక్కడే తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ప్రత్తిపాటి ఆదేశించారు. రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ మాంసం, కూరగాయాలు, ఇతర వ్యర్థాలు వేయడం వల్ల పరిసరాలు పాడవుతాయని, దాంతో అంతిమంగా నష్టపోయేది మీరేననే విషయాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే విక్రయదారులకు సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజల నుంచి మరోసారి ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తానని ఆయన స్పష్టంచేశారు. విక్రయదారులకు ఒకటికి రెండుసార్లు చెప్పి చూడాలని, అప్పటికీ పద్ధతి మార్చుకోని వారిని ఉపేక్షించవద్దని, జరిమానాలు విధించైనా వారి ప్రవర్తన మార్చాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం అమల్లో బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి





**బెల్లంపల్లి మే 08(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి,షాదీ ముభారఖ్ చరక్కుల పంపిణి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అధికారులతో కలిసి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి మండలం,బెల్లంపల్లి మున్సిపాలిటీ, నెన్నెల మండలం,కాసిపేట మండలం, తాండూర్ మండలాలకు చెందిన మొత్తం 141 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116/-చొప్పున చెక్కులు అందజేశారు.మొత్తం పంపిణీ చేసిన నిధులు సుమారుగా ఒక కోటి నలభై ఒక లక్షల పదహారు వేల మూడు వందల యాభై ఆరు రూపాయలు. ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆడపిల్లల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.అలాగే పేద మధ్య తరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందనన్నారు.సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెరగడంలో కూడా ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అయన తెలిపారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకత పాటిస్తూ నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే వినోద్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ధావ స్వాతి రమేష్ బాబు,వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## స్నేహితుడి కుమార్తె వివాహానికి హాజరైన మిత్ర బృందం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 1982-83 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రుడు మాధవరం సత్యనారాయణ (సత్యం) టీచర్ కుమార్తె వివాహం ఆర్మూర్ శివారులోని సప్తగిరి కన్వెన్షన్ హాల్లో జరిగింది ఈ వివాహానికి ఆనాటి మిత్రులు హాజరై నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని వధూవరులను ఆశీర్వదించారు. మిత్రుడు సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహానికి హాజరైన వారిలో సంజయ్ సింగ్ బబ్లు, వివేకానంద్, పడాల్ గణేష్, జెస్సు ఆనంద్, అజయ్ , గంగా మోహన్, ఖోడే మనోహర్, మురళి, రాజ్ కుమార్, రాజన్న (టీచర్), బండారి నరేందర్, ప్రకాష్ గౌడ్, పడాల్ గణేష్ (టీచర్) తదితరులు ఉన్నారు.

**మరో వివాహానికి హాజరైన మిత్రులు**

ఆనాటి మరో మిత్రుడు పౌంజని శ్రీనివాస్ కుమారుడు వివాహం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మిత్రులుక్ జెస్సు ఆనంద్, అజయ్, పడాల్ గణేష్, గంగా మోహన్, ఖోడే మనోహర్, మురళి, మోహన్, టేస్గుర్ గంగా మోహన్ లు హాజరై అక్షింతలు చెల్లి వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ పట్టణం మే 08 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని బండారు గార్డెన్స్‌లో జరిగిన ప్రముఖ నాయకులు,ఆత్మీయ సోదరులు పంతంగి శ్రవణ్ కుమార్ గౌడ్ వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది..ఈ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..వివాహ వేదిక వద్దకు చేరుకున్న పున్న కైలాష్ నేతకు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు..అనంతరం ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు..దంపతులు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు..ఈ వివాహ వేడుక కేవలం ఒక కుటుంబ వేడుకలా కాకుండా, రాజకీయ మరియు సామాజిక ప్రముఖుల కలయికగా మారింది..పున్న కైలాష్ నేతతో పాటు జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు...

## చిన్నారులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చౌటుప్పల్ మండలం మే 08 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ మండల కేంద్రంలో గల జయ శ్రీ ఫంక్షన్ హాల్ నేడు సందడిగా మారింది..నియోజకవర్గ ప్రముఖ నాయకులు చెరుకు లింగస్వామి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది..ఈ శుభకార్యానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..వేడుకలో భాగంగా నూతన వస్త్రాలను ధరించిన చిన్నారులను ఆయన ఆత్మీయంగా హత్తుకొని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు..అనంతరం చెరుకు లింగస్వామి కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు నాయకులు, ప్రముఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,లింగస్వామి కుమారుల వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో చౌటుప్పల్ పట్టణంలో రాజకీయ కోలాహలం కనిపించింది..వచ్చిన అతిథులందరినీ చెరుకు లింగస్వామి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి కృతజ్ఞతలు తెలిపారు...


## బెల్లంపల్లిలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలనీ వినతి



**బెల్లంపల్లి మే 08(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో పోలీస్ ట్రైనింగు.సెంటర్ ఏర్పాటుపై శుక్రవారం హోమ్ శాఖ మంత్రి (తెలంగాణ సిఎం)రేవంత్ సచివాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణలోనీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ కి ఐపిఎస్ అదికారి నియామకం ద్వారా బెల్లంపల్లికి ఎంతో ప్రసిద్ధి ఉంటుందని, గతంలో బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ కి ఐపిఎస్ అదికారి ఏఎస్పీ గా పని చేసిన సి.వి.ఆనంద్ ఐపిఎస్ నేడు తెలంగాణ డి.జి.పిగా పదవి బాధ్యతలపై సిఎం రేవంత్రెడ్డి హోమ్ శాఖ మంత్రి గా ఆదనపు బాధ్యతలపై, బెల్లంపల్లిలో రెవెన్యూ భూములు సింగరేణి షాప్ల అమ్మకాలు క్వార్టర్ కబ్జాలు ఇందిరమ్మ ఇళ్లు పేరున సింగరేణి భూములులో వ్యాపారలు నిర్వాహణపై,ఎస్బీఐ బెల్లంపల్లి వద్ద సింగరేణి స్థలం కబ్జాచేసి ఇచ్చుట వ్యాపారల నిర్వాహణ ద్వారా నేడు బెల్లంపల్లిలో సింగరేణి సంస్థ ఆనవాళ్లు లేకుండా అవడం,నేడు సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి ఇయునవారు సింగరేణి సంస్థ షాప్ అమ్మకాలల్లో లక్షల రూపాయలు లంచం తీసుకుని కొనుగోలు చేసినవారి పేరు మార్పులో సింగరేణి ఎస్టేట్ అధికారుల అవినీతిపై అలాగే బెల్లంపల్లి ఫుట్ పాత్ స్థలం అద్దెకిఇచ్చిన వ్యాపారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలనీ,సింగరేణి సంస్థ.షాప్ లను నేడు లక్షల రూపాయలకి అమ్ముకోవడంపై సిఎం రేవంత్ రెడ్డి కి గురువారం సచివాలయంలో బెల్లంపల్లిలో జరుగుతున్నా భూకబ్జాలపై బెల్లంపల్లిలో చేనేత షాప్ తీసివేసి ఒక ప్రముఖ రీడీమేడ్ షాప్ కి అలాట్ మెంట్ పై సిబిఐ దర్యాప్తు జరపాలని ఇచ్చిన వినతిని,సిఎం సిబిఐ దర్యాప్తుకై హోమ్ శాఖ చీఫ్ సెక్రటరీ కి పంపిన విషయంపై తెలంగాణ డిజిపి సి.వి.ఆనంద్ ఐపిఎస్ బెల్లంపల్లిలో ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ద్వారా ప్రజావాణి నిర్వాహణ పై విజ్ఞప్తి చేసిన సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బిసి నాయకులు కొలి పాక శ్రీనివాస్.

## స్నేహితుడి కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

-సప్తగిరి కన్వెన్షన్ హాల్లో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, చిననాటి స్నేహితుడు మాధవరం సత్యనారాయణ (సత్యం) టీచర్ కూతురు వివాహం ఆర్మూర్ శివారులోని సప్తగిరి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన వివాహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరై నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట స్నేహితులు వివేకానంద్, రాజన్న టీచర్, బట్టు శంకర్, కరుణాకర్, 23వ వార్డు కౌన్సిలర్ బొట్టు రాజు, బీజేవైఎం, బిజెపి నాయకులు కలిగోట ప్రశాంత్, రాచర్ల దశరథ్ తదితరులు ఉన్నారు.

## ప్రత్తిపాడులో రైతు ఉత్పత్తిదారుల సంఘం బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మే 8):** ప్రత్తిపాడు మండలంలో రైతు ఉత్పత్తిదారుల బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సెర్ప్ ఎల్ హెచ్ డైరెక్టర్ మహిత హాజరై సభ్యులకు దిశానిర్దేశం చేశారు.రైతు సంఘాలను మరింత బలోపేతం చేసి రైతులకు లాభదాయకమైన వ్యవసాయ విధానాలను అందించేందుకు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.సమావేశంలో రైతుల అభివృద్ధి,వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన చర్యలు,రైతు ఉత్పత్తిదారుల సంఘాల పాత్రపై చర్చించారు.అలాగే రైతులకు అందుతున్న పథకాలు,సహాయ సహకారాలపై అధికారులు సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు నిర్వాహకులు రాయ్,ఐబీ జిల్లా ప్రాజెక్టు నిర్వాహకులు భరత్,మండల అభివృద్ధి అధికారి ఎంవిఆర్ కుమార్ బాబు,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు,ప్రత్తిపాడు వ్యవసాయ అధికారిణి జోకా అమృత,ఏపీఎం ఫామ్ అనిల్,ఏపీఎం జి శ్రీనివాసరావు,సీసీలు ప్రసాద్,వెంకట్,నూకరత్నం,హైపర్స్ సంస్థ ప్రతినిధులు మరియు సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,సంబంధిత శాఖల అధికారులు,రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్లు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కత్తిపూడిలో ఘనంగా మహాకుంభాభిషేక మహోత్సవం

--- ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ





**మే 08 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.గ్రామంలోని కృష్ణుడి ఆలయం వద్ద ఈనెల 9వ తేదీన జరగనున్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి,శ్రీ గోపాలకృష్ణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ మహిళలు పవిత్ర కలశాలతో భక్తి శ్రద్ధలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో కోలాటాలు,భజనలు,ఆధ్యాత్మిక గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భక్తుల హారతులు,శివనామస్మరణల మధ్య గ్రామమంతా భక్తిమయ వాతావరణంతో నిండిపోయింది.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ మాట్లాడుతూ మహాకుంభాభిషేక మహోత్సవం గ్రామానికి ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకువస్తోందన్నారు.భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,శివభక్తులు గాబు కృష్ణమూర్తి,గౌతు నాగు కేలంగి జన, కంచిబోయిన శ్రీను,సాదనాల లక్ష్మీబాబు,కొయ్యా రమణ,గౌతు ఎర్రబాబు,గౌతు అర్జునబాబు,కర్రి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.భక్తులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కృష్ణదేవిపేటలో తప్పిన ప్రాణనష్టం

భీకర గాలులకు కుప్పకూలిన భారీ వృక్షం





**గొలుగొండ మే 08 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో శుక్రవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తృటిలో తప్పింది. స్థానిక ఏపీజీవీబీ బ్యాంకు సమీపంలో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. చూస్తుండగానే ఆకాశం మేఘావృతమై, భీకరమైన ఈదురుగాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి అక్కడే ఉన్న ఒక పురాతనమైన భారీ బీపీ వృక్షం వేళ్లతో సహా కదిలి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఒక్క నిమిషం అటు ఇటు అయినా పెద్ద విపత్తే సంభవించేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. వృక్షం కూలిన సమయంలో సరిగ్గా దాని నీడలోనే ఒక వ్యక్తి కూరగాయలు విక్రయిస్తున్నాడు. చెట్టు ఒక్కసారిగా విరిగి పడుతుండటాన్ని గమనించిన సదరు వ్యాపారి, అత్యంత చాకచక్యంగా సమయస్ఫూర్తితో పక్కకు దూకేశాడు. దీంతో ఆయన ప్రాణాపాయం నుండి తృటిలో బయటపడ్డారు. భారీ వృక్షం నేలమట్టమైనప్పటికీ, ఆ సమయంలో అక్కడ జనసంచారం తక్కువగా ఉండటం మరియు వ్యాపారి అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. పెద్ద గండం గడిచిందని అటు వ్యాపారి, ఇటు స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకోగా, ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కాసేపు తీవ్ర కలకలం రేగింది.

## చిన్నారులను ఆశీర్వదించిన : నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!







**ప్రతినిధి కురుపాటి గణేష్ హైదరాబాద్ మే 08 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్‌లోని మన్సూరాబాద్ సహారా ఎస్టేట్‌లో శుక్రవారం జరిగిన ఓ వేడుకలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు..నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరి గ్రామానికి చెందిన ప్రముఖులు తాటి సురేష్ కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ శుభకార్యం సహారా ఎస్టేట్‌లో వైభవంగా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పున్న కైలాష్ నేత, నూతన పట్టువస్త్రాలు ధరించిన చిన్నారులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..సురేష్ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి,వారికి తన ఆత్మీయ పలకరింపులను అందించారు..కుటుంబ సంప్రదాయాలను గౌరవిస్తూ ఇటువంటి శుభకార్యాలు జరుపుకోవడం సంతోషదాయకం..చిన్నారులు విద్యాబుద్ధులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను..అని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో కైలాష్ నేతతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రముఖులు, కార్యకర్తలు మరియు తాటి సురేష్ బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..కార్యక్రమ నిర్వాహకులు కైలాష్ నేతకు ఘనంగా స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలిపారు...

# ఐటీఆర్ దాఖలు చేసే ముందు ఈ రెండు పనులు చేయండి.. లేకుంటే మీకు రీఫండ్ రాదు!




ఫారం 26 అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే.. ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే సమయం వచ్చినప్పుడు చాలా మంది పన్ను చెల్లింపుదారులు తొందరపడి తమ రిటర్న్‌లను దాఖలు చేస్తారు. కానీ మీరు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందుకోకూడదనుకుంటే లేదా మీ పన్ను వాపసు నిలిచిపోయినట్లయితే, దాఖలు చేసే ముందు, ఖచ్చితంగా ఫారమ్ 26%వార్షిక సమాచార ప్రకటన తనిఖీ చేయండి. ఫారం 26% అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే, మీరు పన్ను క్రెడిట్ పొందడంలో సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల రిటర్న్ దాఖలు చేసే ముందు అన్ని ఎంట్రీలు సరిగ్గా నమోదు అయ్యాయో నిర్ధారించుకోవడం ముఖ్యం.

**ఫారమ్ 26% ని తనిఖీ చేయాలి:**

అనేది ఫారం 26% కంటే ఎక్కువ సమాచారాన్ని అందించే వివరణాత్మక పత్రం. ఇది బ్యాంకు నుండి పొందిన వడ్డీ, డివిడెండ్, షేర్లు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకం, అద్దె, విదేశీ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ ఖర్చుల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. అనేది మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్ బ్లూప్రింట్, ఇది పన్ను శాఖ వద్ద అందుబాటులో ఉంటుంది. మీరు మీ ఐటీఆర్‌లో ఎటువంటి సమాచారాన్ని పూరించకపోయినా, అదిలో నమోదు చేయబడితే, మీకు తర్వాత ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు రావచ్చు. అందువల్ల ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఏదైనా వ్యత్యాసం గమనించినట్లయితే, పోర్టల్‌లో అభిప్రాయాన్ని అందించండి.

**ఎప్పటి వరకు ఐటీఆర్ దాఖలు చేయవచ్చు?**

2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025 (ఆడిట్ కాని సందర్భాలలో). ఫారమ్‌లు ఇంకా పూర్తిగా అప్‌డేట్ చేసినప్పటికీ.. మీరు ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ద్వారా మీ ఐటీఆర్ ని ఇప్పుడే ప్రారంభించవచ్చు. ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ఒక చిన్న దశ కానీ చాలా ముఖ్యమైన దశ. ఇది మీ రిటర్న్‌ను సరిగ్గా ఉంచడమే కాకుండా, పన్ను వాపసులో జాప్యం, నోటీసు వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.

# ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు.. ఈ జాబితాలో భారతదేశం ఉందా?









అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం. అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం.

1 / 6

ఆస్ట్రేలియా జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది. ఆస్ట్రేలియా- జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది.

2 / 6

రష్యా జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని. రష్యా- %ఖూ+హా% జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని.

3 / 6

దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది. దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది.

4 / 6

అమెరికా- యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది.

5 / 6

ఇండోనేషియా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది. ఇండోనేషియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది.



# విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయినప్పుడు వేగం ఎంత? ఎన్ని రకాల ల్యాండింగ్స్

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.. మే 21న ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో 227 మంది ప్రయాణికులకు ఆ ప్రయాణం మరపురాని అనుభవంగా మారింది. విమానం గాల్లో ఎత్తుకు చేరుకోగానే వాతావరణం మారిపోయింది. అలాగే అకస్మాత్తుగా భారీ వడగళ్ల తుఫాను, బలమైన అల్లకల్లోలం. అంటే గాలులు విమానాన్ని కుదిపేశాయి. పరిస్థితి చాలా తీవ్రంగా మారింది. పైలట్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. అంటే, విమానం షెడ్యూల్ చేసిన గమ్యస్థానానికి ముందే సమీపంలోని విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అత్యవసర ల్యాండింగ్ అంటే ఏమిటి? దాని విధానం ఏమిటి? అటువంటి పరిస్థితిలో పైలట్ ఏం చేస్తారో తెలుసుకుందాం.

**అత్యవసర ల్యాండింగ్ ఎప్పుడు జరుగుతుంది?**

విమానం అకస్మాత్తుగా సాంకేతిక సమస్యను ఎదుర్కొన్నప్పుడు లేదా ఇంజిన్ వైఫల్యం, ఇంధన లీక్, క్యాబిన్ ఒత్తిడి కోల్పోవడం, ల్యాండింగ్ గేర్ సమస్యలు లేదా వైద్య అత్యవసర పరిస్థితి వంటి నిరంతర విమాన ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చే ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు పైలట్ అత్యవసర ల్యాండింగ్ అవసరం అవుతుంది.

**ఎన్ని రకాల అత్యవసర ల్యాండింగ్‌లు ఉన్నాయి?**

ఫెడరేషన్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నివేదిక ప్రకారం.. అత్యవసర ల్యాండింగ్‌లు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి.

బలవంతంగా ల్యాండింగ్ ఇంజిన్ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు, వెంటనే ల్యాండ్ చేయవలసి వచ్చినప్పుడు.

ముందు జాగ్రత్త ల్యాండింగ్ ఇంధనం అయిపోవడం వంటి స్పష్టమైన ప్రమాదం ఉన్నప్పుడు పైలట్ ముందు జాగ్రత్త చర్యగా ల్యాండింగ్ చేస్తాడు.

ల్యాండింగ్ విమానం భూమిపై కాకుండా నీటిపై (నది, సరస్సు లేదా సముద్రం) దిగవలసి వచ్చినప్పుడు.

అత్యవసర ల్యాండింగ్ సమయంలో విమానం వేగం ఎంత?



సాధారణంగా సాధారణ ల్యాండింగ్‌లో విమానం వేగం గంటకు 240 నుండి 300 కి.మీ. కానీ అత్యవసర ల్యాండింగ్ సమయంలో పైలట్ వేగాన్ని తగ్గిస్తాడు. ఇది సాధారణంగా గంటకు 150 నుండి 200 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ వేగంతో ఆపడానికి ఎక్కువ దూరం అవసరం.

**అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ఏమి చేస్తాడు?**

పైలట్ ప్రమాద సంకేతం అందుకున్న వెంటనే, అతను త్వరగా కొన్ని దశలను అనుసరిస్తాడు.

“మేడే” అని పిలవడం: ముందుగా, పైలట్ “మేడే మేడే మేడే” అని పిలవడం ద్వారా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి హెచ్చరిక చేస్తాడు.

ల్యాండింగ్ సైట్‌ను ఎంచుకోవడం: పైలట్ సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకుంటాడు. సమీప రన్‌వే, హైవే, ఓపెన్ ఫీల్డ్.

వేగం, ఎత్తును నియంత్రించడానికి: ఫ్లాప్‌లు, ల్యాండింగ్ గేర్‌లను ఉపయోగించి, విమానం గాలిలో నిలిచిపోకుండా వేగం, ఎత్తును తగ్గిస్తారు.

గాలి దిశను పరిగణనలోకి తీసుకోవాలి: విమానం సహజంగా నెమ్మదించేలా ల్యాండింగ్ ఎల్లప్పుడూ గాలికి వ్యతిరేకంగా జరుగుతుంది.

ఇంజిన్ లేదా వ్యవస్థను ఆపివేయడం: ఇంజిన్‌కు మంటలు లేదా ప్రమాదం ఉంటే ఇంధన సరఫరా, విద్యుత్ వ్యవస్థను నిలిపివేస్తుంది.

ప్రయాణికులు సిద్ధం కావాలి: క్యాబిన్ సిబ్బంది ప్రయాణికులను “బ్రేస్ పొజిషన్” తీసుకోవాలని, సీట్ బెల్టులు బిగించుకోవాలని, మాస్కులు ధరించాలని కోరుతున్నారు.

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.

# ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్ ఫీచర్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!




కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోని ఒక పోస్ట్‌లో .. ఉబర్ తన అడ్వాన్స్‌డ్ టిప్ ఫీచర్‌కు సంబంధించి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నోటీసు జారీ చేసింది. ఈ ఫీచర్ కింద, వేగవంతమైన సేవ పేరుతో కస్టమర్ల నుండి టిప్స్ తీసుకుంటున్నారు. దీనిని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా వర్గీకరించింది. ఈ ఫీచర్‌పై ఉబర్ నుండి వివరణ కోరింది. అలాగే ఇది అదనపు ఛార్జీల కోసం కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నట్లుగా పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లోని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగవంతమైన సర్వీస్ పేరుతో కస్టమర్లను ముందస్తుగా టిప్ ఇవ్వమని బలవంతం చేయడం లేదా ప్రేరేపించడం అనైతికమైనది.. దోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రవర్తన స్పష్టంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతి. ఈ విషయంపై %జజుూా% దృష్టి సారించింది. ఆ తర్వాత అధికారం ఉబర్‌కు నోటీసు పంపి సమాధానం కోరిందని మంత్రి చెప్పారు. కస్టమర్ సంబంధిత సేవలన్నింటిలోనూ న్యాయంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

# బ్యాంకింగ్ మోసాలకు చెక్.. త్వరలో అన్ని సేవలకు ఒకటే నెంబర్?




ఇటీవల కాలంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ప్రజలు ఎక్కువగా తమ సొమ్మును బ్యాంకుల్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచి ఉన్న చోటే చెడు ఉందనే చందాన బ్యాంకింగ్ రంగంలో మోసాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మోసాలపై కంప్లైంట్ చేయడానికి ఒక్కో బ్యాంక్ ఒక్కో నెంబర్ పెడుతుంది. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా ఉండడంతో అన్ని బ్యాంకులు ఒకే నంబర్ వాడేలా చర్యలు తీసుకోబోతున్నారు. భారతదేశంలో త్వరలో బ్యాంకులు ఇన్‌కమింగ్ కాల్ సామర్థ్యాలతో వ్యక్తిగత జాతీయ కాలింగ్ నంబర్‌లను ఉపయోగించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యలు ద్వారా అధికారిక కాల్స్‌ను కస్టమర్‌లు సులభంగా గుర్తించవచ్చు. అలాగే బ్యాంకింగ్ రంగ మోసాలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు “1600%ఇఇ%” సిరీస్‌లోని మల్టీ అవుట్‌బౌండ్-ఓన్లీ నంబర్‌లను ఉపయోగిస్తున్నాయి. అయితే ఇవి ఇన్‌కమింగ్ కాల్స్‌కు మద్దతు ఇవ్వవు. కాబట్టి ప్రస్తుతం బ్యాంకులు ప్రతి బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన జాతీయ నంబర్‌ను కేటాయించే వ్యవస్థను ప్రతిపాదించాయి. ముఖ్యంగా 1600%ఇఇ% సిరీస్‌లో ఉండే నంబర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సామర్థ్యాలతో వస్తుంది. ప్రతి బ్యాంకుకు ఒక జాతీయ నంబర్, అలాంటి నంబర్లకు ఇన్‌బౌండ్ కాల్‌లను అనుమతించడం వల్ల కస్టమర్ భద్రత, అనుభవం మరింత మెరుగుపడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రుణ రికవరీ కోసం ఈ నంబర్లనే ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ ఈ విధానాన్ని కొన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియలను అవుట్‌సోర్స్ చేస్తున్నందున మూడో పార్టీ ఏజెంట్లు కూడా 1600%ఇఇ% సిరీస్‌ను ఉపయోగించాల్సి ఉంటుందా. లేదా? అనే దానిపై అనిశ్చితి ఉంది. ఈ విషయంపై ఆర్‌బీఐ, టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి స్పష్టత కోరుతున్నట్లు పలువురు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదనంగా బ్యాంకులు 1600%ఇఇ% నంబర్‌ల వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలను, సంప్రదించడానికి ముందస్తు అనుమతి ఇచ్చిన క్లయింట్‌లకు మినహాయింపులను అభ్యర్థిస్తున్నాయని పేర్కొంటున్నారు.

# మాస్‌కు మత్తెక్కించే ఎలక్ట్రిక్ బైక్.. ఫీచర్లు, సామర్థ్యం వివరాలివే..!




ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ లో అనేక కొత్త మోడళ్లు సందడి చేస్తున్నాయి. స్టైల్, రేంజ్, పికప్ తదితర వాటిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు మాత్రమే విడుదలయ్యేవి. వాటికి ఆదరణ బాగున్నా.. బైక్ లంటే ఇష్టపడేవారు మాత్రం దూరంగా ఉండేవారు. ఇప్పుడు స్కూటర్లతో పాటు బైక్ ల విభాగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన జెనో అనే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ కంపెనీ.. ఎమారా పేరుతో మోటారు సైకిల్ ను విడుదల చేసింది. ఇది దేశంలోనే మొదటి స్పోర్ట్ యుటిలిటీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ (ఎస్ యూఈఎమ్) అని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆ బైక్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. జెనో ఎమారా ఎలక్ట్రిక్ బైక్ ప్రత్యేకతల్లోకి వెళితే.. ఈ బండి సుమారు 250 కిలోల బరువు మోస్తుంది. మిగిలిన ఈవీలతో పోల్చితే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంది. దీనిలోని 4 కేడబ్ల్యూహెచ్ అన్ బోర్డ్ బ్యాటరీని 8 కేడబ్ల్యూహెచ్ వరకూ విస్తరించుకోవచ్చు. సింగిల్ చార్జింగ్ పై సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 95 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. మాస్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకుని ఈ బండిని తయారు చేశారు. మల్టీ మోడల్ చార్జింగ్ ఎకో సిస్టమ్ తో జెనో బైక్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాటరీ స్వాపింగ్, ఫాస్ట్ చార్జింగ్, హోమ్ చార్జింగ్ లను వినియోగదారులు ఎంపిక చేసుకోవచ్చు. దీని ద్వారా చార్జింగ్ విషయంలో వినియోగదారులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని కీలక ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలను కల్పించాలని జెనో లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి దేశమంతటా 20 వేలకు వాటిని విస్తరించనుంది. జెనో ఎమారా బైక్ ను ప్రజలందరికీ అందుబాటులో ధరలో తీసుకురానున్నారు. వినియోగదారులు ఆ బైక్ ను బ్యాటరీతో కొనుగోలు చేయవచ్చు. లేదా బ్యాటరీ యూజ్ ఏ సర్వీస్ (బాస్) విధానాన్ని ఎంచుకోవచ్చు. బ్యాటరీతో పాటు బైక్ ను రూ.1,19,000కు కొనుగోలు చేసుకోవచ్చు. ముందుగా ఆర్డర్ చేసుకున్న 5 వేల మందికి రూ.లక్షకే అందజేస్తారు. ఆ తర్వాత ఐదువేల ఆర్డర్లకు రూ.1,04,000కు అందిస్తారు. పదివేల నుంచి 20 వేల వరకూ వచ్చిన ఆర్డర్లకు రూ.1,09,000 చొప్పున తీసుకుంటారు. బాస్ విధానంలో బైక్ ప్రారంభ ధర రూ.64 వేల నుంచి మొదలవుతుంది. సబ్ స్క్రైబర్లు ప్రీ పెయిడ్ ఎనర్జీ ప్లాన్లను తీసుకోవచ్చు. 48 కేడబ్ల్యూహెచ్ కి నెలకు రూ.1500, అలాగే 120 కేడబ్ల్యూహెచ్ కు నెలకు రూ.2500, లేదా కేడబ్ల్యూహెచ్ కి రూ.52 చొప్పున పోస్టు పెయిడ్ ఆప్షన్ తో వెళ్లవచ్చు. బాస్ విధానంలో మొదటి 5 వేల మందికి రూ.64 వేలు, ఆ తర్వాత ఐదువేల మందికి రూ.69 వేలు, అనంతరం మరో పది మందికి రూ.74 వేలకు బండిని అందజేస్తారు. ఎమారా బైక్ కోసం ముందుగా ఆర్డర్ చేసుకోవచ్చు. జెనో వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా రూ.935 చెల్లించి బుక్కింగ్ చేసుకునే అవకాశం ఉంది. వీరికి ప్రత్యేక తగ్గింపు ధర, డెలివరీ స్లాట్లు లభిస్తాయి. 2026లో ఈ బైక్ డెలివరీలు జరుగుతాయి.

అఖండ భూమి





## 'యూరి' డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్..

**ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది.**




'యూరి: ది సర్జికల్ స్ట్రైక్' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత డైరెక్టర్ ఆదిత్య ధర్ నుంచి ఆరేళ్ల గ్యాప్ వచ్చింది. ఇంత గ్యాప్ తీసుకుని ఆయన ఏం చేస్తున్నాడా అని ఆడియన్స్ ఎదురుచూస్తుండగా, ఇప్పుడు "ధురంధర్" అంటూ ఒక పవర్ ప్యాక్డ్, రా యాక్షన్ ట్రైలర్‌తో షాక్ ఇచ్చాడు. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు ఈ ట్రైలర్ సినిమాలోని మెయిన్ క్యారెక్టర్లను పరిచయం చేసే తీరు చాలా భయంకరంగా ఉంది. ముఖ్యంగా అర్జున్ రాంపాల్ పోషించిన 'మేజర్ ఇక్బాల్' ఏజెంట్ గా పాత్రను పరిచయం చేసిన విధానం గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఒక వ్యక్తి శరీరం నుంచి కొక్కేలతో మాంసాన్ని వేలాడదీస్తున్నట్లు చూపించిన షాట్స్ చాలా డిస్టర్బింగ్‌గా, రాగా ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో హీరోగా, ఒక కొత్త రకమైన లాంగ్ హెయిర్, గడ్డంతో రగ్డ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ట్రైలర్ మొత్తం ఇండియా పాకిస్తాన్ సెటప్‌లో, టెర్రరిజం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఈ కథ 2000ల తొలినాళ్లలో హిజ్బుల్ ముజాహిదీన్‌లో అండర్‌కవర్‌లో చొరబడిన మేజర్ మోహిత్ శర్మ (ఇఫ్తికార్) నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కినట్లు ప్రచారం జరుగుతోంది. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ ఈ సినిమాలో స్టార్ కాస్టింగ్ గట్టిగానే ఉంది. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ పాత్ర స్ఫూర్తితో ఆర్. మాధవన్ 'అజయ్ సన్యల్'గా కనిపిస్తుండగా, సంజయ్ దత్ 'ఎస్పీ చౌదరి అస్లాం'గా, అక్షయ్ ఖన్నా 'రెహ్మాన్ డకైత్'గా పవర్ ఫుల్ రోల్స్‌లో కనిపించారు. ట్రైలర్ మొత్తం యాక్షన్ మోడ్‌లోనే సాగింది. అయితే, ఇది రొటీన్ బాలీవుడ్ దేశభక్తి టెంప్లేట్‌ను ఫాలో అవుతుందా అనే అనుమానం కూడా కలుగుతోంది. కానీ, డైరెక్టర్ ఆదిత్య ధర్ 'యూరి'తో ప్రూవ్ చేసుకున్నాడు కాబట్టి, యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉన్నాయి. అయితే, ట్రైలర్‌లో చూపించిన హింస డోస్ కాస్త ఎక్కువగానే ఉంది. ఇది ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

# పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్.. ' కోసం రంగంలోకి దిగేనా?

> ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 'హరి హర వీరమల్లు' షూటింగ్‌ని పూర్తి చేయడమే కాకుండా దాని కోసం రంగంలోకి దిగి అందరిని ఆశ్చర్య పరిచారు.

జనసేనాని, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఫుల్ జోష్‌తో ఉన్నారు. అదే జోష్‌తో వరుసగా పెండింగ్‌లో ఉన్న సినిమాలని చక చక పూర్తి చేస్తూ మునుపెన్నడూ లేనంతగా అభిమానుల్లో జోష్ నింపుతూ సరికొత్త ఉత్సాహాన్ని అందిస్తున్నారు. ఓ పక్క ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరో పక్క సినిమాలు వరుసగా పూర్తి చేస్తున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న హరి హర వీరమల్లు షూటింగ్‌ని పూర్తి చేయడమే కాకుండా దాని కోసం రంగంలోకి దిగి అందరిని ఆశ్చర్య పరిచారు. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు మూవీ ప్రమోషన్స్‌కు ఆమడ దూరం ఉండే పవన్ కల్యాణ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ప్రమోషన్స్‌లో పాల్గొనడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. హరి హర వీరమల్లు ప్రమోషన్స్‌ని తన భూజలకెత్తుకుని ఎంత వరకు ప్రమోట్ చేయాలో అంతవరకు చేసి పవన్ ఇలా కూడా చేస్తాడా? అని అంతా అవాక్కయ్యేలా చేశారు. ఫలితం ఎలా ఉన్నా ప్రాజెక్ట్ డిలే అయింది కాబట్టి నిర్మాత ఏ.ఎం.రత్నం నష్టపోకూడదని తన వంతు ఏ మేరకు సహయ సహకారాలు అందించాలో అంత వరకు చేసి సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లారు. ట్రైలర్: 'యూరి' డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. ఇదే పంథాను ఓజీ కి కూడా అనుసరించి మరోసారి అందరిని ఆశ్చర్యపరిచారు పవన్. సుజీత్ డైరెక్షన్‌లో పవన్‌తో నిర్మాత డీవీవీ దానయ్య నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 25న భారీ స్థాయిలో విడుదలై పవన్ కల్యాణ్ సినిమాల్లోనే సరికొత్త రికార్డులు నెలకొల్పింది. వరల్డ్ వైడ్‌గా ఈ మూవీ దాదాపుగా రూ. 300 కోట్ల మేర వసూళ్లని రాబట్టి పవన్ స్టామినాని నిరూపించింది. దీని తరువాత పవన్ నుంచి వస్తున్న మూవీ ఉస్తాద్ భగత్‌సింగ్. హరీష్ శంకర్ డైరెక్టర్. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ హరి హర వీరమల్లు, ఓజీ చిత్రాల తరహాలో ఆలస్యం అవుతూ వచ్చిన ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు పూర్తయింది. పవన్‌కు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయింది. బ్యాలెన్స్ వర్క్ పూర్తి కావాల్సి వుంది. గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తరువాత హరీష్ శంకర్, పవన్‌ల కలయికలో రానున్న సినిమా కాబట్టి ఉస్తాద్ భగత్‌సింగ్ పై భారీ అంచనాలున్నాయి. డిసెంబర్ నుంచి ప్రమోషన్స్ మొదలు పెట్టాలని దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. ఫస్ట్ సింగిల్‌ని డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నామని రీసెంట్‌గా జరిగిన 12ఏ రైల్వేకాలనీ మూవీ ఈవెంట్‌లో వెల్లడించారు. 'హిట్ 3' దొంగ సొంత టీమ్‌లో లేడు.. ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్! వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే హరి హర వీరమల్లు, ఓజీ చిత్రాల ప్రమోషన్స్‌లో పాల్గోని ఫ్యాన్స్‌లో జోష్ పెంచిన పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్‌సింగ్ మూవీ ప్రమోషన్స్‌లోనూ పాల్గొంటారా? అంత టైమ్ కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫ్యాన్స్ కూడా పవన్ ఉస్తాద్ ప్రమోషన్స్‌ని కూడా ముందుండి నడిపిస్తారా? లేక టీమ్‌కే వదిలేస్తారా? అని చర్చించుకుంటున్నారు. పవన్ వస్తే వచ్చే మైలేజీ వేరుగ ఉంటుందని, తను ప్రమోషన్స్‌లో పాల్గొనాలని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. అంతా ఆశపడుతున్నట్టే ఉస్తాద్.. కోసం పవన్ రంగంలోకి దిగుతాడా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## 'హిట్ 3' దొంగ సొంత టీమ్‌లో లేడు.. ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్!

**'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి 18 గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది.**



'ఐబొమ్మ' రవి అరెస్ట్ తర్వాత, అతని పైరసీ సామ్రాజ్యం గురించి ఒక్కొక్కటిగా షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఇండస్ట్రీకి వందల కోట్లు నష్టం కలిగించాడని పోలీసులు చెబుతున్నా, అసలు ఇతను ఈ పైరసీని ఎలా నడిపించాడనేది పెద్ద మిస్టరీ. అయితే, నాని 'హిట్ 3' సినిమా విషయంలో జరిగిన ఒక సంఘటన, రవి టెక్నిక్ ఎంత డేంజరస్‌గా ఉందో బయటపెట్టింది. 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి కొన్ని గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. ఇది చూసి ఇండస్ట్రీ మొత్తం, ముఖ్యంగా నాని ప్రొడక్షన్ హౌస్ షాక్ అయింది. సినిమా ఇంకా థియేటర్లకే రాలేదు, ఓటీటీకి అసలే ఇవ్వలేదు.. మరి ఇంత క్లియర్ ప్రింట్, అదీ ఒరిజినల్ క్వాలిటీతో ఎలా బయటకు వెళ్లింది? అనే ప్రశ్న ఇండస్ట్రీలో అప్పట్లో బాగా వైరల్ అయ్యింది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు సహజంగా ఇలా జరిగినప్పుడు, అందరి వేళ్లూ ప్రొడక్షన్ టీమ్ వైపే చూపిస్తాయి. తమ సొంత టీమ్‌లోనే ఎవరో దొంగ ఉన్నాడని, ఉద్యోగుల్లో ఎవరో ఒకరు ఈ ఫైల్‌ను లీక్ చేసి ఉంటారని ఆ ప్రొడక్షన్ హౌస్ భావించింది. దీనివల్ల కంపెనీలో ఒకరిపై ఒకరికి నమ్మకం పోతుంది, అనవసరమైన అనుమానాలు మొదలవుతాయి. 'హిట్ 3' టీమ్ కూడా కొద్దికాలం పాటు తమ వాళ్లనే అనుమానించింది. కానీ, ఐబొమ్మ రవి అరెస్ట్ తర్వాత పోలీసులు చేసిన విచారణలో అసలు నిజం బయటపడింది. 'హిట్ 3' లీక్ వెనుక "లోపలి మనిషి" లేడు. ఐబొమ్మ రవే నేరుగా ఆ సినిమా సర్వర్లను హ్యాక్ చేసి, ఫైల్‌ను దొంగిలించినట్లు పోలీసులు నిన్న నిర్ధారించారు. ఇది మామూలు పైరసీ కాదు, ఇది ఒక పక్కా 'హై లెవెల్ హ్యాకింగ్' అని అందరికీ ఒక క్లారిటీ వచ్చింది. ట్రైలర్: 'యూరి' డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. ఇది ఇండస్ట్రీకి చాలా పెద్ద వార్నింగ్ బెల్. రవి కేవలం ఓటీటీలో వచ్చిన తర్వాత కంటెంట్‌ను కాపీ చేయట్లేదని ఈ సంఘటనతో తేలిపోయింది. ఏకంగా సినిమా రిలీజ్‌కు ముందే, ఫైనల్ ప్రింట్‌ను దాచుకునే మెయిన్ సర్వర్లనే హ్యాక్ చేసి, ఫైల్‌ను ఎత్తుకెళ్లాడు. అందుకే అతనికి కొన్ని గంటల ముందే 'ఒరిజినల్ క్వాలిటీ' దొరికింది. ఈ టెక్నాలజీతోనే అతను కోట్లు సంపాదించి ఉంటాడని అర్థమవుతోంది. 'హిట్ 3' ఉదంతం ఒకటి చాలు, ఐబొమ్మ రవి నెట్‌వర్క్ ఎంత బలంగా ఉందో చెప్పడానికి. ఇన్నాళ్లూ తమ ఉద్యోగులనే అనుమానిస్తున్న ప్రొడక్షన్ హౌస్‌లకు ఇప్పుడు అసలు దొంగ ఎవరో తెలిసింది. ఈ హ్యాకింగ్ స్కెచ్ బయటపడటంతో, ఇకనైనా ఇండస్ట్రీ తమ డిజిటల్ సెక్యూరిటీని పటిష్టంగా మార్చికోవాల్సిన అవసరం ఉందని పోలీసులు చెబుతున్నారు.

# ప్రకృతి అందాల నడుమ అందాల నేహా



'చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత సినిమా హిట్ కావడంతో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమా ఆఫర్లు వస్తాయి అనుకున్నారు. కానీ నేహా శర్మ తప్పుడు అడుగుల కారణంగా కెరీర్ మొత్తం తలకిందులు అయిందనే వారు చాలామంది ఉన్నారు. చిరుత వంటి మంచి హిట్ మూవీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని సినిమాలను ఎంపిక చేసుకుంటే తప్పకుండా పెద్ద సినిమా ఆఫర్లు వచ్చేవి. చిన్న సినిమాలకు ఓకే చెప్పడం, పెద్దగా ప్రాధాన్యత లేని సినిమాల్లో నటించడం వల్ల ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. టాలీవుడ్‌లోనే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటించింది. కానీ లక్ ఈమెకు కలిసి రాలేదు. కానీ అందంతో పాటు, ప్రతిభ ఉన్న కారణంగా ఇండస్ట్రీలో ఇప్పటికీ కొనసాగుతోంది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు నేహా శర్మ అందాల ఆరబోత.. నేహా శర్మ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 17 ఏళ్లు పూర్తి అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అందం అన్నట్లుగా కనిపిస్తూ కవ్విస్తూ ఉంది. 37 ఏళ్ల వయసులోనూ టీనేజర్ మాదిరిగా కనిపిస్తున్న నేహా శర్మ చాలా మందికి ఇప్పటికీ అభిమాన నటి అనడంలో సందేహం లేదు. నాజూకు అందంతో పాటు, ఫోటో జెనిక్ ఫేస్ కావడంతో నేహా శర్మను చాలా మంది ఇప్పటికీ అభిమానిస్తూనే ఉంటారు. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని చాలా మంది అంటూ ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె షేర్ చేసే ఫోటోలు, వీడియోలను చూస్తే ఆ విషయం నిజం అనిపిస్తుంది. తాజాగా మరో ఫోటో షూట్ తో నేహా శర్మ చూపు తిప్పనివ్వడం లేదు. బాబోయ్ ఏంటి ఈ అందం అంటూ చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేసేలా ఉంది. ట్రైలర్: 'యూరి' డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. క్లీ వేజ్ షో తో మతిపోగొడుతోంది... ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 20 మిలియన్‌ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న నేహా శర్మ ఎప్పటిలాగే మరో అందమైన ఫోటో షూట్ ను షేర్ చేసింది. ఈసారి అందమైన ప్రకృతిలో నేహా కనిపించింది. సహజంగానే నేహా శర్మ చాలా అందంగా ఉంటుంది. అలాంటి నేహా శర్మ అందమైన ప్రకృతిలో ఉంటే అంతకు మించిన అందం అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో చేస్తూ, థైస్ అందాలను చూపించడంతో పాటు, అందమైన ఫేస్ తో, డిఫరెంట్ ఔట్ ఫిట్ లో నేహా శర్మ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తున్నారు. నేహా శర్మ షేర్ చేసిన కొన్ని గంటల్లోనే ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అంతే కాకుండా దాదాపుగా రెండు లక్షల మంది ఫోటోలను లైక్ చేయడంతో పాటు, కామెంట్ చేసి షేర్ చేశారు. దాంతో ఈ అమ్మడి క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ బాడ్ న్యూస్ సినిమాతో అందాల నేహా ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... గత సంవత్సరం బాడ్ న్యూజ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రాధాన్యత ఉన్న గెస్ట్ రోల్ లో కనిపించింది. సినిమా ఆఫర్లు ఎక్కువగా వస్తున్నప్పటికీ ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. బాలీవుడ్‌లో ఎక్కువగా ఈమె సినిమాలు చేస్తుంది. మంచి పాత్రలతో అప్రోచ్ అయితే తప్పకుడా సౌత్ సినిమాలు చేస్తాను అని ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో నేహా శర్మ చెప్పుకొచ్చింది. తప్పకుండా ఈ అమ్మడు మరోసారి టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేయాలని ఈ ఫోటోలు చూసిన వారు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. నేహా శర్మ అందం ఏమాత్రం తగ్గకపోగా మరింత అందంగా ఇప్పుడు కనిపిస్తుంది. కనుక హీరోయిన్‌గా మరో పదేళ్ల పాటు నేహా శర్మ కు ఆఫర్లు వచ్చే స్కోప్ ఉంది. మరి ఫిల్మ్ మేకర్స్ పట్టించుకుంటారా అనేది చూడాలి.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559